ప్రజాశక్తి
శనివారం 28 జూన్ 2025 8 పేజీలు
గుంటూరు పల్నాడు

సిఫార్సులకు పెద్దపీట

- సచివాలయ ఉద్యోగుల బదిలీకి రాజకీయ జోక్యం
- పట్టణ ప్రాంత ఉద్యోగులకు నేడు గుంటూరులో కౌన్సెలింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల బదిలీకి రంగం సిద్ధమైంది. ఐదేళ్ళ ఒకేచోట పనిచేసిన వారికి బదిలీ అనివార్యమని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలో 80 శాతం మందికి స్థాన చలనం తప్పేలా లేదు. అయితే బదిలీలో రాజకీయ సిఫార్సులు ప్రధానమయ్యాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అందిన సమాచారం ప్రకారం ఎమ్మెల్యేలు, ఎంపిల సిఫార్సులు లేకుండా బదిలీలు జరగడం లేదు. దీంతో ఎక్కువ మంది ఉద్యోగులు తమకు కావాల్సిన స్థానం కోసం ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను అధికారులకు అందచేసినట్టు తెలుస్తోంది.

2019లో సచివాలయాలు ఏర్పాటయ్యాయి. ఒకే సచివాలయం పరిధిలో ఐదేళ్ళు పూర్తయినవారికి బదిలీ తప్పనిసరి చేయడంతో జిల్లాలో ఉన్న ఐదు వేల మంది ఉద్యోగుల్లో 80 శాతం మంది దరఖాస్తు చేశారు. బదిలీలకు దరఖాస్తుల పరిశీలన గురువారం నుంచి ప్రారంభమైంది. ఈనెల 29 కల్లా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కౌన్సెలింగ్ పూర్తి చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. శనివారం స్థానిక వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఉమ్మడి జిల్లాలోని పట్టణ ప్రాంత ఉద్యోగులందరికీ కౌనెల్సింగ్ నిర్వహించనున్నారు. పట్టణ ప్రాంతాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే వారు కొంత మంది ఉండగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వెళ్లేలా చాలా మంది దరఖాస్తులు చేసుకున్నారు. కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియకు అనుమతిచ్చారు. బదిలీలు ▶ 2లో

మంచినీళ్లు అడిగితే కేసులా..?

- రాజధానిలో దళితులపై అక్రమ కేసును తక్షణమే తొలగించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు

5లో

యువకులపై లాఠీలతో విరుచుకుపడుతున్న పోలీసులు (ఫైల్‌ఫోటో)

పోలీసుల దుశ్చర్యకు నేడు నిరసన

మానవ హక్కుల పరిరక్షణ సదస్సు - హాజరుకానున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - తెనాలి

చట్టాన్ని రక్షించాల్సిన అధికారులే ఆ చట్టాన్ని ఉల్లంఘిస్తే పర్యవసానం ఎలా ఉంటుందో ఇటీవల తెనాలిలో పోలీసుల చర్యలు స్పష్టం చేశాయి. పైగా తప్పును తప్పుగా ఒప్పుకోకుండా దానిని సమర్ధించుకునేందుకు పోలీసులు చేసిన విఫలయత్నాలు మరింత ప్రతికూల పరిస్థితులకు దారితీశాయి. ఒక్కమాటలో చెప్పాలంటే పోలీసు శాఖ ప్రతిష్టను దిగజార్చాయి. ఒక కానిస్టేబుల్‌పై నలుగురు యువకులు దాడి చేశారని పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులుగా పేర్కొన్నవారిని అరెస్ట్ చేసి, కోర్టుకు హాజరుపరచాల్సి ఉన్నా చట్ట విరుద్ధంగా వ్యవహరించి అత్యంత పాశవికంగా వ్యవహరించారు. అరెస్ట్ చేసిన సమయంలో పోలీసులు నిందితులపై కొనసాగించిన కీచకపర్వం అరెస్ట్ చేసిన నెలరోజులకు ఓ వీడియో ద్వారా వైరలైంది. నిందితులపై పోలీసులు పాశవికంగా లాఠీలతో దాడి చేయటం, ఇద్దరు సిఐలు వీధిరౌడీల్లా వ్యవహరించటం సర్వత్రా ▶ 2లో

జీతాలు పెంచకుంటే సమ్మె తప్పదు

2లో

జగన్ కారు తనిఖీ

సామర్థ్యాన్ని పరీక్షించిన రవాణా శాఖాధికారులు

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

మాజీ సిఎం వైఎస్ జగన్ కారును రవాణా శాఖాధికారులు శుక్రవారం జిల్లా ఎస్‌పి కార్యాలయంలో తనిఖీ చేశారు. వైసిపి కార్యకర్త సింగయ్య ఈ వాహనం కిందపడి మృతి చెందిన నేపథ్యంలో ఈ కారుకు నిబంధనల మేరకు ఫిట్‌నెస్ ఉందా? అని మోటారు వెహికిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర ప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. ఈనెల 24న తాడేపల్లిలో జగన్ నివాసం నుంచి తెచ్చిన వాహనాన్ని జిల్లా ఎస్‌పి కార్యాలయంలో ఉంచారు. వైఎస్ జగన్ సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఈనెల 18న జరిగిన ర్యాలీలో ఏటూకూరు వద్ద జరిగిన ప్రమాదంలో చీలి సింగయ్య మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో జగన్ ప్రయాణిస్తున్న బుల్లెట్ ప్రూఫ్ వాహనాన్ని మంగళవారం రాత్రి నల్లపాడు పోలీసులు స్వాధీనం చేసుకోగా శుక్రవారం ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించారు. ఈ ఘటనలో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, పిఎ నాగేశ్వర్‌రెడ్డి, వైసిపి నేతలు వైవి సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజినిని నిందితులుగా ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు.

మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు, వేదికపై కేంద్ర మంత్రి చంద్రశేఖర్, రాష్ట్ర హోం మంత్రి అనిత

టెక్నాలజీపై అప్‌డేట్ అవ్వండి

- యువత, పోలీసులకు సిఎం చంద్రబాబు పిలుపు
- ఎఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకోవాలని పోలీసులకు సిఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణని అన్నారు. ఎఐ ఫర్ ఏపీ పోలీస్–హ్యాకథాన్–2025 కార్యక్రమాన్ని శుక్రవారం ఆర్‌విఆర్ జెసి కాలేజీలో నిర్వహించగా సిఎం చంద్రబాబు హాజరయ్యారు. నేరాల కట్టడికి.. వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై హ్యాకథాన్ నిర్వహించారు. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఎఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథానులో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో వివిధ కళాశాలల విద్యార్థులు, పోలీసు అధికారులను ఉద్దేశించి సిఎం మాట్లాడారు. ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని, పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని, దానికి ఈ హ్యాక్‌థాన్ నిర్వహణే నిదర్శనమని చెప్పారు. సాంకేతికత వల్ల పాలనలో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. డ్రోన్లు, సిసి కెమెరాల వల్ల చాలా వరకు ▶ 2లో

వినుకొండలో భారీ అగ్నిప్రమాదం

ప్లాస్టిక్ వ్యర్థాల గోదాము దగ్ధం - రూ.1.10 కోట్లు ఆస్తి నష్టం

ప్రజాశక్తి - వినుకొండ

ప్లాస్టిక్ వ్యర్థాల గోదాంలో షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి రూ.1.10 కోట్ల ఆస్తి నష్టం వాటిల్లిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున వినుకొండ పట్టణంలో జరిగింది. స్థానిక గొర్రెల మండి వద్ద రైల్వేట్రాక్ సమీపంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాల గోదాములో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. ప్రకాశం జిల్లా కురిచేడు మండలం పడమట వీరయ్యపాలెం గ్రామానికి చెందిన నెమలయ్య పదేళ్ల నుండి వినుకొండలోని రైల్వేట్రాక్ సమీపంలో రంగస్వామి ప్లాస్టిక్ వర్క్స్ ట్రేడర్స్, వెంకటేశ్వర ట్రేడర్స్ పేర్లతో ప్లాస్టిక్ వ్యర్థాల గోదామును నిర్వహిస్తున్నారు. ప్లాస్టిక్ ట్రేడర్స్ ద్వారా సుమారు 30 మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నారు. కొన్ని రోజులుగా సేకరించిన ప్లాస్టిక్ సీసాలు, పైపులు, ట్యూబులు, గోతాలు తదితర ప్లాస్టిక్ వ్యర్థాలను గోదాంలో నిల్వ ఉంచగా శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో ▶ 2లో

టెక్నాలజీపై అప్‌డేట్ అవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

నేరాలలో దర్యాప్తు సులువు అవుతోందన్నారు. క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నామని, అమెరికాలో సిలికాన్ వ్యాలీ.. ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ.. థింక్ గ్లోబల్లీ.. యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోందని అన్నారు.

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిపాలనలో రియల్ టైం గవర్నన్స్‌ను పరిచయం చేసి సిటిజన్స్ సేవలను డిజిటల్‌గా అందించటానికి ఈ-సేవా, మీ-సేవా పేరుతో ప్రజలకు పాలనను అందుబాటులోకి తెచ్చారని చంద్రబాబును కొనియాడారు. పాలనలో జవాబుదారితనం కోసం బయోమెట్రిక్ ఇంటిగ్రేట్ చేయటంతో పాటు కాగితాలపై ఉన్నభూ రికార్డులను డిజిటలైజేషన్ చేశారన్నారు. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అని, వాట్సప్ గవర్నస్ అని దేశం మొత్తం ఏపీ వైపు చూసేలా చేస్తున్నారన్నారు. క్వాంటం కంప్యూటింగ్‌లో చాలా వరకు సమస్యలు పరిష్కారం అయ్యాయని, క్వాంటం కంప్యూటింగ్ ఖర్చుతో కూడుకున్న సర్వీసు అయినా ప్రపంచంలో నాలుగు లక్షల మంది వ్యాపారులు దాని ద్వారా సేవలు పొందుతున్నారని చెప్పారు. కృత్రిమ మేధ గురించి అలోచించి సమాజంలో జరిగే మోసాలను పరిష్కరించేలా దాదాపు 160 మందిలో 60 మంది బెస్ట్ ఐటీ నిపుణులను తీసుకొని హ్యాక్‌థాన్ నిర్వహిస్తున్నారన్నారు. హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా ఏఐ హ్యాకథాన్ నిర్వహిస్తున్నామని, ఏఐ హ్యాక్‌థాన్ ద్వారా పోలీసులకు, ప్రభుత్వానికి దేశంలోనే మంచి పేరు తేవాలని చెప్పారు.

డీజీపీ హరిష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ జాతీయస్థాయిలో మొట్టమొదటిసారి జనరేటివ్ ఏఐ మరియు ఎజెంటిక్ ఎఐ ద్వారా రానున్న రోజుల్లో చట్టాన్ని అమలును చేసేలా రాష్ట్ర పోలీస్ శాఖ ఏఐ 4 ఆంధ్ర పోలీస్-2025 హ్యాక్‌థాన్‌ను నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర పోలీస్ విభాగం మొదటి నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవటంలో దేశంలో ముందు ఉందన్నారు. టెక్నాలజీ డెవలప్మెంట్ బృందాలు, కొంతమంది అసాధారణ ప్రతిభ కలిగిన విద్యార్థుల సమూహాలతో కూడిన 60 అత్యంత సమర్ధవంతమైన బృందాలను ఎంపిక చేశామని, వీరు హ్యాక్‌థాన్‌లో తదుపరి 36 గంటల ఆవిష్కరణ కోసం పోలీసులతో కలిసి పనిచేస్తారని వివరించారు. సిలికాన్ వ్యాలీ, గ్లోబల్ ఏఐ కమ్యూనిటీ బృందాలు ఈ ఈవెంట్‌ను నిశితంగా పరిశీలిస్తున్నాయన్న సమాచారం ఉందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్టి త్రిపాఠి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, మహమ్మద్ నజీర్ అహ్మద్, గళ్లా మాధవి, ధూళిపాళ్ల నరేంద్రకుమార్, తెనాలి శ్రావణ కుమార్, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఐజి సిహెచ్. శ్రీకాంత్, ఎఐ టెక్నాలజీ సంస్థ సిఇఒ కొత్త సూర్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ జి.కోటేశ్వరరావు, డిప్యూటీ మేయర్ సజీలా, ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు, ఆర్ వి ఆర్ అండ్ జేసీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు చలో తెనాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

పోలీసులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని దళిత యువకులపై దాడి చేసే హక్కు లేదని సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు చెప్పారు. నేడు శనివారం పోలీస్ దాడులు నిరసిస్తూ చలో తెనాలి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ తాడేపల్లి మేక అమరారెడ్డి నగర్ లో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ న్యాయస్థానాలు ఎన్నిసార్లు చెప్పినా పోలీసులు తీరు మారటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు విధులకు సంబంధించి ఓటు ఆదేశాలను సైతం ధిక్కరించడం పట్ల అసంపూర్తి వ్యక్తం చేశారు. దళిత యువకులు తప్పు చేశారని తెలిస్తే చట్టం ముందు నిలబెట్టాలి గాని, లాటీలకు పని చెప్పకూడదని హితవు పలికారు. ఈ దుర్మార్గాన్ని ఖండించక పోతే భవిష్యత్తులో మరిన్ని తెనాలి ఘటనలను సరి చూడాలి వస్తుందనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కె బాబురావు, వై బర్నబాస్, ఎన్ దుర్గారావు, సిహెచ్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు పెంచకుంటే సమ్మె తప్పదు

ప్రజాశక్తి-గుంటూరు

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచకుంటే సమ్మె తప్పదని, ఆ తర్వాత నగర ప్రజలకు కలిగే అసౌకర్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఇంజినీరింగ్ విభాగం జిల్లా కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచాలని రాష్ట్రవ్యాప్త నిరసనలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను విభజించి పారిశుధ్య కార్మికులకు జీతం పెంచి, ఇంజినీరింగ్ కార్మికులకు జీతం పెంచకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీతాల పెంచలేదని అన్నారు. తక్కువ జీతాలు పొందుతున్న చిరు ఉద్యోగులు, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేటట్లు చూస్తామని టిడిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చినా.. మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికులకు తల్లికి వందనం, ఇతర సంక్షేమ పథకాలు ఏవీ వర్తింపచేయట్లేదని విమర్శించారు. 2024 ఎన్నికలకు ముందు 17 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలకు జీవోలు జారీ చేయకుండా కూటమి ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను తీవ్ర దోపిడీకి గురి చేసిందని మండిపడ్డారు. ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు వెంటనే పెంచకుంటే రాష్ట్రవ్యాప్తంగా అత్యవసర సర్వీసులైన తాగునీరు సరఫరా, వీధి దీపాలు, ఇతర ఇంజినీరింగ్ కార్మికులందరూ నిరవధిక సమ్మెకు పూనుకుంటామని హెచ్చరించారు. వచ్చేనెల 4వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల రాష్ట్రవ్యాప్త మహాధర్నా జరుగుతుందని, ధర్నాలో సమ్మె తేదీని ప్రకటిస్తామని చెప్పారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నాయకులు పి.పూర్ణచంద్రరావు, కాటమరాజు, కుమార్, రత్నబాబు, రసూల్, నరసింహారావు పాల్గొన్నారు.

జిఎంసి ఎదుట ఆందోళన చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికులు

పోలీసుల దుశ్చర్యకు నేడు నిరసన

(మొదటి పేజీ తరువాయి)

చర్చనీయాంశమైంది. పోలీసులపైనే దాడి చేస్తారా? మాపై దాడి చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో చూపిస్తామన్నట్లు పోలీసులు వ్యవహరించారు. నిందితులపై పలు కేసులున్నాయని, వారిది నేర చరిత్రని, భవిష్యత్‌లో ఇలా ఎవ్వరూ విర్రవీగకూడదంటే పరోక్షంగా పోలీసులపై దాడికి సాహసించకూడదన్న సందేశం ఇచ్చేందుకు శిక్షించామని పోలీసులు చెప్పుకొస్తుంటే, దానిని ఆ శాఖ ఉన్నతాధికారులు సమర్ధించారు కూడా. అసలు నిందితులను శిక్షించే అధికారం పోలీసులకెక్కడిది? ఏ చట్టంలో ఉంది? పోలీసులే నిందితులను శిక్షిస్తే కోర్టులు, చట్టాలు ఎందుకన్నది పెద్ద ప్రశ్న.

ఇదిలా ఉంటే జరిగిన ఘటనను దళిత, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. నిందితులను అరెస్ట్‌చేసి కోర్టుకు హాజరుపరచాలి కాని శిక్షించటం ఏమిటి? వారి వ్యక్తిత్వాన్ని హననం చేసి, కుటుంబ సభ్యుల పరువును బజారుకీడ్చే హక్కు పోలీసులకు లేదని, పోలీసులు చేసింది ముమ్మాటికీ తప్పేనని అంటున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల విషయానికి వస్తే పోలీసుల చర్యలను అధికార పార్టీ సమర్ధించగా వైసిపి తప్పుబట్టింది. బాధిత కుటుంబాలను వైసిపి అధినేత జగన్ పరామర్శించటం, పోలీసుల చర్యలపై విమర్శించటమే కాకుండా వైసిపికి అండగా ఉన్న సామాజిక తరగతులపై ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. దీనిని ఖండించిన అధికార పార్టీ నిందితులను పెంచిపోషించే నైజానికి జగన్ పరామర్శే ఉదాహరణంటూ జగన్‌ను విమర్శిస్తూనే పోలీసుల చర్యలను సమర్ధించారు. ఇక కాంగ్రెస్ పార్టీ తరపున మాజీ ఎంపి హర్షకుమార్ కూడా పోలీసుల చర్యలను తప్పుబట్టారు. సిపిఎం వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పోలీసులు చట్టాన్ని చేతిలోకి తీసుకుని, బాధ్యతారహితంగా వ్యవహరించారని విమర్శించింది.

దళిత, ప్రజా సంఘాలు బాధిత కుటుంబాలకు అండగా నిలవటంతో ఈ ఘటనలో కొత్త కొణాలు వెలుగు చూశాయి. అసలు గొడవకు ఆద్యుడైన కానిస్టేబుల్ భార్య తానూ దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినేనని, తన భర్తను హతమార్చేందుకు నిందితులు ప్రయత్నిస్తే వారిని ఎలా వెనుకేసుకొస్తారని ప్రశ్నించింది. ఇది చాలదన్నట్లు బిసి సామాజిక వర్గానికి చెందిన కానిస్టేబుల్ పై దాడిని ఖండిస్తున్నామని, అతనికి అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని కొన్ని బిసి సంఘాలు కొత్త పల్లవి అందుకున్నాయి. ఈ ఘటనలో మొత్తంగా దళిత, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ప్రమేయం హర్షించదగినదే. ఎవరెన్ని చెప్పినా ఘటనలో పోలీసులు వ్యవహరించిన తీరు చట్టాన్ని ఉల్లంఘించటమే. కానిస్టేబుల్‌పై దాడి ఘటనపై కేసునమోదు చేసిన పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించకపోగా, దళిత, ప్రజా సంఘాల ప్రమేయాన్ని తప్పుదారి పట్టించేందుకు కానిస్టేబుల్ భార్యను రంగంలోకి దించటం, మరోవైపు బిసి సంఘాలను కానిస్టేబుల్‌కు మద్దతుగా మాట్లాడించటం వెనుక కూడా పోలీసుల హస్తం ఉందనే వాదనలున్నాయి. చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు పోలీసులు విశ్వప్రయత్నమే చేస్తున్నారు. బహిరంగంగా దుర్మార్గంగా వ్యవహరించిన పోలీసులై చర్యలేంటన్నది ఇప్పటికీ గోప్యమే. హైకోర్టు, సుప్రీంకోర్టు, మానవ హక్కుల సంఘాలు ఈ ఘటనను సుమోటోగా తీసుకుని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించకుంటే సామాన్యుల వెన్నువిరిచే పోలీసుల తీరు ప్రశ్నార్థకంగానే మిగులుతుంది.

నేడు మానవ హక్కుల పరిరక్షణ సదస్సు

పోలీసుల తీరును నిరసిస్తూ ఇప్పటికే ప్రజాసంఘాలు సుప్రీంకోర్టు, హైకోర్టును ఆశ్రయించగా, శనివారం సాయంత్రం 4 గంటలకు ఐతానగర్ పొట్టిశ్రీరాములు పార్కులోని కమూనిటీ హాలులో ప్రముఖ న్యాయవాది పి.విద్యాసాగర్ సారధ్యంలో మానవ హక్కుల పరిరక్షణ సదస్సు నిర్వహించనున్నారు. అన్ని రాజకీయ పార్టీలకు ఆహ్వానం పంపారు. పలు ప్రజాసంఘాల నాయకులతోపాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరుకానున్నారు.

వినుకొండలో భారీ అగ్నిప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే ట్రాక్ సమీప నుండి మంటలు ఎగిశాయని, కంపెనీలో కార్మికులు భయభ్రాంతులతో పరుగులు తీశారని నిర్వాహకులు చెబుతున్నారు. ప్లాస్టిక్ సామగ్రి నుండి వెలువడిన మంటలు ఒక్కసారిగా చెలరేగి గోడౌను మొత్తం మంటలు అలుముకుని ప్లాస్టిక్ అంతా బూడిదైంది. పరిసర ప్రాంతాలను పొగ కమ్మేసింది. చుట్టుపక్కల ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. వినుకొండ ఫైర్ అధికారి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక దళం తెల్లవారుజామున 3.30 గంటలకు ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపునకు ప్రయత్నించింది. భారీగా అగ్నికీలలు ఎగిసిపడటం, ఆ ప్రాంతమంతా పొగ చుట్టుముట్టడంతో మంటలను పూర్తిగా అదుపు చేయటం సాధ్యం కాలేదు. దీంతో నరసరావుపేట, దర్శి నుండి అగ్నిమాపక దళాలను తెప్పించి మంటలను అదుపు చేశారు. వినుకొండ మునిసిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ సంఘటన ప్రాంతానికి చేరుకొని నాలుగు వాటర్ ట్యాంకులను తెప్పించి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. వినుకొండ సిఐ శోభన్‌బాబు ఆధ్వర్యంలో ఎస్సై సమీర్‌బాష సిబ్బందితో సంఘటన ప్రాంతాన్ని చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనా స్థలిని నరసరావుపేట డిసిఎఫ్ఒ శ్రీధర్‌బాబు పరిశీలించారు.

ప్రమాదంలో ప్లాస్టిక్, గోతాలు, పైపులు ట్యూబులు తదితర ప్లాస్టిక్ పెద్ద బ్లేయరు బూడిదయ్యాయని, వాటి విలువ రూ.1.10 కోట్లు ఉంటుందని ఫైర్ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. బీహార్ నుండి వచ్చిన 20 మంది కూలీల కుటుంబాలు ప్రతిరోజు తమ ప్లాస్టిక్ కంపెనీలో ఉంటున్నారని, వీరితోపాటు ఈ ప్రాంతంలో అనేకమంది కూలీలు తమ ఫ్యాక్టరీలో పనిచేస్తూ జోనోపాధి పొందుతున్నారని యజమాని నెమలయ్య తెలిపారు. ప్లాస్టిక్ సేకరణ కార్మికుల నుండి కొనుగోలు చేసిన ప్లాస్టిక్ వస్తువులను తమ ఫ్యాక్టరీలో గ్రేడింగ్ చేసి బ్లేయర్లుగా నిల్వచేసి విక్రయిస్తామని చెప్పారు. రంగస్వామి ప్లాస్టిక్ వర్క్‌కు రూ.30 లక్షలు, వెంకటేశ్వర ట్రేడర్స్‌కు రూ.50 లక్షలు బ్యాంకులో అప్పు ఉందని తెలిపారు. ఎంతోమంది కార్మికులకు ఉపాధి కల్పించే తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

బాధితులన్ని ఆదుకుంటాం: ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవి ఆంజనేయులు అన్నారు. ఘటనా స్థలిని పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ఇండస్ట్రీ యజమాని నెమలయ్య కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. అగ్ని ప్రమాదం వివరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ప్లాస్టిక్ వ్యర్థాల గోదాములు, కొన్ని పరిశ్రమలకు సంబంధించిన స్టాక్ పాయింట్ల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయనవెంట టిడిపి దర్శి నియోజకవర్గ నాయకులు కడియాల లలిత్ సాగర్, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, నిశంకర్రావు శ్రీనివాసరావు ఉన్నారు.

సిఫార్సులకు పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థి వ్యక్తిగత అభ్యర్థన ఆధారంగా చేస్తారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు దరఖాస్తులు ఉన్నాయా లేదా అని పరిశీలిస్తారు. వికలాంగులైన పిల్లల తల్లిదండ్రులులకు బదిలీల్లో ప్రాధాన్యత ఇచ్చారు. ఉద్యోగులను గ్రేడ్‌ల వారీగా విభజించారు.

వైసిపి ప్రభుత్వం సచివాలయాలు ఏర్పాటు చేసినప్పుడు గ్రామాల్లో 11 మంది, పట్టణ ప్రాంతాల్లో 9 మంది ఉండేలా నిర్ణయం తీసుకున్నారు. తాజాగా గత ఆరు నెలల కాలంలో జరిగిన సర్దుబాటు తరువాత జిల్లాలో 3500 జనాభాపై ఉన్న సచివాలయంలో 8 మంది, 2500 మంది నుంచి 3500 మంది జనాభా ఉండే సచివాలయాల పరిధిలో ఏడుగురు, 2500 జనాభా లోపు ఉంటే ఆరుగురు ఉద్యోగులు ఉండేలా మార్గదర్శకాలు జారీ చేశారు. ఉద్యోగులను గ్రేడ్ల వారీగా విభజించారు. ఆయా గ్రేడ్ ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారు కోరుకున్న స్థానం లేదా పక్క గ్రామాలు, మండలాలకు బదిలీ చేయనున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో 462, గ్రామ సచివాలయాలు 872 ఉన్నాయి. వీటిల్లో దాదాపు 11 వేల మంది వరకు పనిచేస్తున్నారు. ఇందులో 9 వేల మంది వరకు బదిలీకి అర్హత ఉంది. ఇప్పటికే 8885 దరఖాస్తులు వచ్చినట్టు తెలుస్తోంది. మొత్తంగా 2019లో సచివాలయాలు ఏర్పాటు సమయంలో దాదాపు 14 వేల మంది నియమితులయ్యారు. వారిలో 3 వేల మంది వరకు ఇప్పటికే ఉద్యోగాల నుంచి వైదొలిగారు. వారికున్న విద్యార్హతల వల్ల ఉన్నత చదువులు, ఇతర రంగాలకు వెళ్లేందుకు చాలా మంది ఉద్యోగులు మానేయగా మరికొంత మంది ఇతర శాఖల్లో ఉద్యోగాలు పొందటం వల్ల సచివాలయాల ఉద్యోగం నుంచి తప్పుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణ ప్రాంతాలు, మండల కేంద్రాల్లో పనిచేయడానికి ఎక్కువ మంది దరఖాస్తు చేసుకున్నారు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగుల సంఖ్య బాగా తగ్గే అవకాశం ఉంది.

ఘర్షణలో ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -దుర్గి

ఇద్దరు వ్యక్తులు ఘర్షణ పడిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన దుర్గి మండలం లోని నిదానంపాడు గుడి వద్ద శుక్రవారం జరిగింది. గాయపడిన వ్యక్తి తెలిపిన వివరాల మేరకు షేక్ సైదా అనే వ్యక్తి నిదానంపాడు గుడి దగ్గర్లో కోళ్ల షాపు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాడు. షేక్ సైదా వద్దకు కోళ్ల నాగేశ్వరరావు అనే వ్యక్తి వచ్చి గొడవ పెట్టుకున్నాడు. గొడవ పెరిగి పెద్దది కావడంతో నాగేశ్వరావు కోపంతో సైదాపై కర్రతో దాడి చేశాడు. తలపై గట్టిగా కర్రతో కొట్టడంతో సైదాకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు స్పందించి వెంటనే సైదాను మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు.

లక్ష్మి మెడికల్ షాప్ సురేష్‌పై కేసు నమోదు

ప్రజాశక్తి - యడ్లపాడు

వైద్యం వికటించి చిన్నారి మృతి చెందిన ఘటన యడ్లపాడులో గురువారం చోటు చేసు కున్న సంగతి అందరికీ తెలిసిందే. మృతురాలు చిన్నారి షాలిని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు ఎస్సై శివ రామకృష్ణ కేసు నమోదు చేశారు. కేసులో పూర్తి విచారణ జరిపి వివరాలు సేకరించారు.

స్టవ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

అంగన్వాడీ కార్యకర్తలకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాత శిశు సంరక్షణలో అంగన్వాడీల సేవలు కీలకంగా మారాయని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట పట్టణం లోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనంలో శుక్రవారం అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థు లకు శుభ్రతతో కూడిన ఆహారం తయారు చేసేం దుకు ప్రభుత్వం సరఫరా చేసిన ఇండక్షన్ స్టవ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యకర్తలతో మాట్లాడుతూ అంగన్వాడీ పాఠశాలల పరిస్థితులు పిల్లల హాజరు పోషణ, ఆహార నిర్వహణ వంట సామాగ్రి పిల్లల ఆరోగ్య పరిస్థితులు పలు అంశా లను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సేవలను అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పిడి రూప్సి రాణి సంబంధిత జిల్లా అధికారులు అంగన్వాడీ కార్యకర్త లు కూటమి నాయకులు పాల్గొన్నారు.

సైనికుల సంక్షేమ సంఘం అవగాహన సదస్సు

ప్రజాశక్తి - వినుకొండ

నరసరావుపేట ఎన్ఎస్పి కాలనీ సాయిబాబా గుడి వద్ద గల మాజీ సైనికుల సంక్షేమ సంఘం భవనంలో ఈరోజు సైనికుల సంక్షేమ సంఘం అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణశీల మన వినుకొండ మాజీ సైనిక సంక్షేమ సంఘం శుక్రవారం సంద ర్శించి ఇక్కడ ఉన్న మాజీ సైనికుల సమస్యలను తెలుసుకుని పరిష్కారం చేసి తదుపరి డిపెండెంట్ ఐడెంటిటీ కార్డ్ జారీ చేశారు. ఎక్స్ సర్వీస్ మ్యాన్ లకు రావలసిన సంక్షేమాలను వివరంగా తెలియ జేశారు. మాజీ సైనికులకు, వీరనారీలకు సంబం ధించిన అన్ని విషయాల గురించి క్లుప్తంగా చర్చిం చినారు. కార్యక్రమంలో అధ్యక్షులు కే.ఈశ్వరయ్య సెక్రెటరీ పాపిరెడ్డి ట్రెజరర్ రాధాకృష్ణ సెక్రెటరీ బి బాలరాజు వైస్ ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు.

చెట్ల పెంపకంతో మానవజాతికి ఎంతో మేలు

చెట్ల ప్రాముఖ్యతను తెలుపుతున్న ప్రభుత్వ సలహాదారు

ప్రజాశక్తి - దుగ్గిరాల

చెట్ల పెంపకం వల్ల మానవజాతికి ఎంతో మేలు జరుగు తుందని అడవి పర్యవేక్షణ శాఖ ప్రభుత్వ సలహాదారు కొమెర అంకారావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో శుక్రవారం విద్యార్థినిలకు చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. పక్షుల సంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాలలో పంటలు బాగా పండుతాయని పక్షుల సంచారం ఉండాలంటే చెట్లు పెంచాలని తెలిపారు. నల్లతుమ్మ చెట్టు మీద పక్షుల గుళ్ళ ఎక్కువగా ఉంటాయి తాటిచెట్లు ఉన్న ప్రాంతంలో భూగర్భ జలాలు ఎక్కువగా ఉంటాయి మర్రి చెట్టు మీద అన్ని రకాల పక్షులు వాలుతాయి అని తెలిపారు. పక్షులు రకరకాల గింజలు విత్త నాలు తిని విసర్జించటం వల్ల రకరకాల చెట్లు పుట్టుకొస్తా యన్నారు. మొక్కలలో రకాలు ఉపయోగాలు వాటిని పెంచవలసిన ఆవశ్యకతను తెలిపారు. చెట్ల వల్ల పర్యావరణ సంరక్షణ జరుగుతుందన్నారు. అనంతరం ఆయనను ప్రధానో పాధ్యాయులు ఎస్.శోభాదేవి సత్కరించారు. కార్యక్రమంలో ఉత్తమ రైతు అవార్డు గ్రహీత ఎర్రు పాపారావు స్థానికులు పసుపులేటి గణేష్, అధ్యాపకబృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

టీబి ముక్తభారత్ అభియాన్ ఇంటెన్సీఫైడ్ క్యాంపెయిన్

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ పరిధిలోని అంగలకుదురు ముక్తి హాస్టల్‌లో టీబి ముక్తభారత్ అభియాన్ కార్య క్రమం శుక్రవారం నిర్వహించారు. సంఘం జాగర్లమూడి పిహెచ్సి వైద్యులు డాక్టర్ హనీఫ్ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి, సర్వే చేసి,స్క్రీనింగ్ చేయించారు. మాట్లాడుతూ 2030 నాటికి క్షయ వ్యాధి లేని భారతదేశంగా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, అందులో భాగంగానే వివిధ హాస్టల్లో నివసి స్తున్న విద్యార్థులకు, కంపెనీలలో పనిచేస్తున్న వర్కర్స్‌కు, స్లమ్ ఏరియాలో నివసి స్తున్న ప్రజలకు క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రెండు వారాల మించి దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవటం, ఆకలి లేకపోవడం, అలసట రావటం, కళ్ళెలో రక్తం బడటం లక్షణాలు కనిపించి నట్లయితే

మాట్లాడుతున్న డాక్టర్ హనీఫ్

గవర్నమెంట్ హాస్పటల్‌లో కళ్లెపరీక్ష చేయించు కోవాలని, చెస్ట్‌ఎక్స్‌రే తీయించుకోవాలని అవగాహన కల్పం చారు. కార్యక్రమంలో తెనాలి టీవీ యూనిట్ సూపర్వైజర్ డాక్టర్ పల్లికొండ రవికుమార్, ఎమ్ఎల్ హెచ్ పి- సౌజన్య, ఏఎన్ఎం లక్ష్మి, ఆశా కార్యకర్తలు సమాధానం అమూల్య, ముక్తి హాస్టల్ ఫాదర్‌మార్ట్ యు. మైఖేల్, సిబ్బంది-రవీంద్ర, భార్గవి, సుమ లత, ఆనంద్ రాజ్, గౌతం పాల్గొన్నారు.

విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ఎంఇఓ బ్రహేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

విద్యార్థులు మద్యం, డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు దూరం గా ఉండాలని రొంపిచర్ల మండల విద్యావనరుల అధికారి డి.బ్రహేశ్వరరావు అన్నారు. మండలంలోని గోగుల పాడు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరల్డ్ నో టుబాకో డే సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఇఓ డి.బ్రహేశ్వరరావు మాట్లా డుతూ మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని సేవించడం వలన అనారోగ్యమునకు గురై జీవితాలు పాడైపోతాయని అన్నారు. వీటి వలన కలిగే దుష్ఫరి ణామాలు గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఓ

వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ జగన్ నరసింహారెడ్డి, ప్రధానోపాధ్యాయులు వై.హనుమంత రావు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మాల మహానాడు సన్మానసభ రాష్ట్ర అధ్యక్షునిగా కొమ్మతోటి పౌలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలో గంగినేని కళ్యాణ మండపంలో మాల మహానాడు సన్మానసభ రాష్ట్ర అధ్యక్షునిగా కొమ్మతోటి పౌలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య ప్రకటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షునిగా కొమ్మ తోటి పౌలుని ఎన్నుకోవడం వినుకొండ నియోజకవర్గానికి ఎంతో ఆనంద దాయకం అని ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరిం చారు. వినుకొండ నియోజకవర్గంలోని మాలల అభివృద్ధి సంక్షేమం జీవన అభివృద్ధి కోసం ప్రభుత్వపరంగా తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు. జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో మాలల అభివృద్ధికి కొమ్ముతోటి పౌలు 10 సంవత్సరాల నుండి వివిధ సేవా కార్య క్రమాలు మాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా డిఎల్‌డిఏ చైర్మన్ లగడపాటి వెంకట్రావు, మాలమహానాడు జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి, జి. చార్వాక్, తెలంగాణ మాలమహా నాడు రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అధికారంలేకున్నా ప్రజల పక్షానే కొనసాగుతాం

ప్రజాశక్తి - పొన్నూరు

అధికారంతో పనిలేకుండా ప్రజల పక్షాన పోరాటం చేసేం దుకు సిపిఐ సిద్ధంగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్ పేర్కొన్నారు. పొన్నూరు పట్టణ భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ మహాసభ శుక్రవారం జరిగింది. ఈ మహాసభకు గుంటూరు ఏడుకొండలు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా జంగాల అజయ్ కుమార్, పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి రామారావు పాల్గొన్నారు. జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధులుగా సిపిఐ నాయకులు, కార్యకర్తలు బ్రిటీష్ పాలనలో జైలు జీవితం గడిపారన్నారు. పుప్పాల సత్యనారాయణ మాట్లా డుతూ ఈనెల 29వ తేదీ మండల కేంద్రమైన పెదకాకాని సిపిఐ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు నియోజకవర్గ మహాసభ జరుగుతుందని సభ్యులందరూ హాజరై ఈ మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేవరకొండ శ్రీనివాసరావు పట్టణ ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నిమ్మకాయల దుర్గాప్రసాద్ మహిళా సంఘం నాయకురాలు స్వప్న సుధా మంగమ్మ రావూరి సుగుణ సూర్యనారాయణమ్మ నిమ్మకాయల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అభినందనలు తెలుపుతున్న కమిటీ సభ్యులు

రవికుమార్‌కు అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రభుత్వ సలహాదారు, ఆంధ్రప్రదేశ్ నాన్‌రెసిడెన్ట్ తెలుగు సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వేమూరి రవికుమారుకు కమిటీ సభ్యులు అభినందనలు తెలిపారు. శుక్ర వారం తాడేపల్లి బైపాస్‌రోడ్డు వద్ద రిలయన్స్ భవనంలోని కార్యాలయంలో మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్స్‌శాల కమిటీ సభ్యులు కలిశారు. కార్యక్రమంలో గుత్తికొండ ధనుంజయరావు, పొట్లబత్తుని లక్ష్మణరావు, శాంతి, పొట్లబత్తుని శ్రీకాంత్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర రావు సస్పెండ్

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు మండలం ములుకుదురు గ్రామ సెక్రెటరీ వెంకటేశ్వరరావు సస్పెండ్ అయ్యారు. ప్రభుత్వ ఖజానాకు చెల్లిం చవలసిన రూ.10 లక్షల 41 వేల 381లు జమ చేయ కుండా సొంత ఖర్చులకు వాడుకున్నట్లు విచారణలో తేలడంతో ఉన్న తాధికారులు ఆయనను సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఆయన ములుకుదురుతో పాటు మాచవరం చింతలపూడి గ్రామాలకు ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. విచారణ అనంతరం వెంకటేశ్వరరావుని కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో చంద్రశేఖరరావు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న పఠాన్ యూసుఫ్

పేద విద్యార్థులకు పఠాన్ యూసుఫ్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణానికి చెందిన ప్రముఖ పఠాన్ జ్యూవలరీస్ అధినేత, పఠాన్ చినస త్తార్ ఖాన్ ట్రస్ట్ అధ్యక్షుడు పఠాన్ యూసుఫ్ శు క్ర వారం పలువురు నిరుపేద విద్యార్థులకు వారి చదువులు కొన సాగించేందుకు గాను రూ. 2లక్షల ఆర్థిక సహాయాన్ని శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా ఆయన నివాసంలో విద్యార్థులకు అందజేశారు. ఆర్థిక సహాయం అందు కున్న వారిలో పెదకూరపాడు మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని చిలువూరి పరమేశ్వరికి రూ. 50 వేలు, ఆమె సోదరి, ఇంట ర్మీడియట్ చదువుతున్న శ్రీలక్ష్మికి రూ. 50 వేలు ఉన్నాయి. చిలకలూ రిపేట పట్టణానికి చెందిన 8వ తరగ తి విద్యార్థిని షేక్ సబీహాకు రూ.50వేలు, జొన్నలగడ్డ గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థిని షేక్ ధనియా సుల్తా నా బేగంకు రూ. 25వేలు అందజేశారు. వీటితో పాటు, వినుకొండకు చెందిన షేక్ ఆరిఫ్ అనే బాలుడి ఆరోగ్య అవస రాల నిమిత్తం రూ. 25 వేలు కూడా అందజేశారు.ఈ సందర్భం గా మర్రి రాజశేఖర్ మాట్లా డుతూ పఠాన్ యూసుఫ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. యూసుఫ్ ఉదారతను అభినందించారు. ఆరాధ్యుల రామకృష్ణ, ప్రైవేటు ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షులు షేక్ జాఫర్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీలకు సత్తెనపల్లి పవర్ లిఫ్టర్

జాతీయ స్థాయి పోటీల్లో రెండు బంగారు పతకాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తెనపల్లికి చెందిన పసుపులేటి వంశీకృష్ణ బంగారు పతకాలు సాధించాడు. కర్ణాటక రాష్ట్రంలో జూన్ 22 నుంచి 30 వరకు జరుగుతున్న జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ సీనియర్ మెన్, జ్యూనియర్, సబ్ జూనియర్ మెన్, ఉమెన్ పోటీల్లో పల్నాడు వంశీకృష్ణ రెండు స్వర్ణాలను కైవసం చేసుకున్నాడు. 83 కిలోల విభాగం డెడ్‌లిఫ్ట్ లో 285 కిలోలు ఎత్తి ఒక బంగారు పతకం, మొత్తం 737.5 కిలోలు బరువెత్తి ఓవరాల్‌గా ఒక బంగారు పతకాన్ని సాధించాడు. ఆగస్ట్ 25 నుంచి సెప్టెంబర్ 3 వరకు యూఎస్ కోస్టారికా, సాన్ జోస్‌లో జరగనున్న వరల్డ్ ఛాంపియన్షిప్‌కు వంశీకృష్ణ ఎంపికైయ్యాడు. వంశీకృష్ణను పల్నాడు జిల్లా అసోసియేషన్ కార్యదర్శి, కోచ్, పి.సురేష్, అధ్యక్షులు రాజు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.సాంబశివరావు, కె.పవన్, ఎం.రాహూల్ గౌతమ్, జి.రమేష్, శాంతయ్య, ప్రముఖులు అభినందించారు.

కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : న్యాయవాదులపై పోలీసుల దాడికి నిరసనగా సత్తెనపల్లిలో న్యాయవాదులు శుక్రవారం కోర్టు విధులు బహిష్కరించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి.అజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని నాలుగు న్యాయస్థానాల న్యాయవాదులు న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మచిలీపట్నంలో డీఎస్పీ రాజు న్యాయవాది బి.శ్యామ్‌కుమార్‌ను దూషించి, దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. న్యాయవాద పరిరక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరారు. న్యాయవాదులు కె.వీరభాస్కరరెడ్డి, డి.శ్రీనివాసరావు, జానీ ఖాజావలి, సిహెచ్.బాబురావు, జె.విజయ్‌కుమార్, ఎవి.కృష్ణా రెడ్డి, బి.రామిరెడ్డి, యు.విద్యాసాగర్‌రెడ్డి, ఎం.ఏడుకొండలు, టి.హరనాథ్, యు.మధు, కె.మార్కు, బి.శ్రీనివాసరావు, ఎన్.శ్రీనివాస్, కె.శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

బుద్ధుని విగ్రహానికి రంధ్రాలు

ప్రజాశక్తి - అమరావతి

స్థానిక 125 అడుగుల ధ్యాన బుద్ధ విగ్రహాన్ని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు, అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శుక్రవారం సందర్శించారు. విగ్రహానికి రెండు రంధ్రాలు పడ్డాయని, పూర్తిగా లీకులతో విగ్రహం పాడవుతోందని చెప్పారు. విగ్రహాన్ని గత ఐదేళ్లలో ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, 2023 నుంచి విగ్రహం పాడైపోతున్నా పట్టించుకోలేదని పేర్కొన్నారు. ప్రస్తుత వర్షాలతోటి విగ్రహం లోపల నుంచి నీరు కింద సీలింగులకు వచ్చి సీలింగులు పాడవుతున్నాయని, తక్షణం మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఒక బృందాన్ని ఏర్పాటు చేసి పెయింటింగ్స్, లేజర్ షో, ఇతర పనులన్నీ చేయించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు లేఖను వెలగపూడి సచివాలయంలోని సిఎం కార్యాలయంలో శుక్రవారం అందించినట్లు వీరాంజనేయులు తెలిపారు.

9న సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు : సిపిఎం

మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

హక్కుల పరిరక్షణ కోసం 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, స్కీం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పిలుపునిచ్చారు. సమ్మెకు సిపిఎం సంపూర్ణ మద్దతిస్తున్నట్లు చెప్పారు. శుక్రవారం స్థానిక పుతుంబాక భవన్లో జరిగిన సిపిఎం పట్టణ కమిటీ సమావేశానికి ఎం.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా విజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ, కార్పొరేట్లకు మేలు చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చారని, పంటలకు మద్దతు ధరలు కల్పించని కారణంగా రైతులు విలువలలాడుతున్నారని చెప్పారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా పెరిగి యువత అగమ్యగోచరంగా ఉందన్నారు. రాష్ట్రంలోని కూటమి పాలన గత వైసిపి పాలనకు తీసుపోని విధంగా ఉందని విమర్శించారు. సూపర్-6 పథకాలను అమలులో విఫలమైందని చెప్పారు. ఈ నేపథ్యంలో జరిగే సమ్మెలో అన్ని రంగాల ప్రజలు పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వీరబ్రహ్మం, పి.సూర్యప్రకాశరావు, ఎం.హరిపోతురాజు, పి.రామారావు, పి.ప్రభాకర్, జి.ఉమాశ్రీ, ఎం.జ్యోతి, షేక్ సైదులు, జె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పిడుగురాళలో కమిషనర్‌కు నోటీసు అందిస్తున్న కార్మికులు

సార్వత్రిక సమ్మెలో తాము పాల్గొంటున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులుకు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం సమ్మె నోటీసు ఇచ్చారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమ్మె కాలపు డిమాండ్లను వెంటనే అమలు చేయాలని, సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని, డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం 4న జరిగే చలో విజయవాడ కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొని, 9న సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో కె.విజయ్, కె.రాజు, జి.శ్రీను, రమేష్, వి.శ్రీనివాస్, వెంకయ్య, నాగరాజు, తిరుపతిరావు, మధుబాబు, బి.రామారావు, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక సిఐటియు కార్యాలయంలో మండల కమిటీ సమావేశంలో కె.మరియమ్మ అధ్యక్షతన జరిగింది. మండల కన్వీనర్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. 9న సమ్మెను, 11న జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. బి.కోటనాయక్, కె..నాగేశ్వరరావు, కె.సీతామహాలక్ష్మి, కె.వెంకటేశ్వర్లు, బి.బాలు, పి.భారతి పాల్గొన్నారు.

చారిత్రక చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మాచర్ల

నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పురాతన ఆలయాలకు నూతన సొగబులు తీసుకొచ్చేందకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, శ్రీ వీరభద్ర స్వామి ఆలయాల అభివృద్ధిపై ఎండోమెంట్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ అధికారులతో ఎమ్మెల్యే శుక్రవారం సమీక్షించారు. కట్టడాలను పరిశీలించారు. శిథిలావస్థకు చేరిన పురాతన కట్టడాల స్థానంలో నూతన నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఆలయానికి ఉత్తరం దిక్కున ఉన్న రథశాల పక్కన గోడను తీసివేసి, ప్రతి వైకుంఠ ఏకదశికి సందర్శకులకు ఉత్తర ద్వారా దర్శనార్థం కల్పించేలా ఏర్పాట్లు చేస్తే ఎలా ఉంటుందని అధికారులను అడిగారు.

అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ పల్నాడు అంటే పౌరుషాలకే కాదు, చారిత్రాత్మక కట్టడాలకు, సంస్కృతి, సంప్రదాయాలకు నెలవని అన్నారు. నియోజకవర్గంలో సత్రశాల, ఎత్తిపోతల, నాగార్జున సాగర్ కొండపై ఉన్న బౌద్ధారామాలు చరిత్రకు ఎంతో ప్రసిద్ధి చెందినవని చెప్పారు. వీటి పునరుద్ధరణకు నిధులు కేటాయించాలని సిఎం చంద్రబాబుకు విన్నవించగా ప్రత్యేక నిధులు మంజూరుకు హామీనిచ్చారని చెప్పారు. కార్యక్రమంలో ఎండోమెంట్ డీఈ సిహెచ్ శ్రీనివాసులు, ఏఈ జయప్రకాశ్, ఎస్.యలమంద, కె.దుర్గారావు, కె.అనీల్‌కుమార్, జి.గణేష్, అర్చకులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వ్యవసాయాధికారిగా జగ్గారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : పల్నాడు జిల్లా నూతన వ్యవసాయాధికారిగా ఎం.జగ్గారావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కమిషనర్ కార్యాలయంలో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పల్నాడు జిల్లాకు వచ్చారు. పల్నాడు జిల్లా ఆవిర్భావం నుండి జిల్లా వ్యవసాయ శాఖాధికారిగా పనిచేసిన ఐ.మురళిని కమిషనర్ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులిచ్చారు. జగ్గారావును వ్యవసాయాధికారుల సంఘం అధ్యక్షులు జగదీశ్వర్‌రెడ్డి, మహిళా సెక్రటరీ కె.అమలకుమారి, సంఘం కోశాధికారి వెంకట నర్సయ్య, జిల్లా వనరుల కేంద్రం శిక్షణా కో-ఆర్డినేటర్ శివకుమారి, ఏడీఏలు, ఏవోలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఇన్‌ఛార్జి ఎంపిపిగా మనీషా

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ : మాచర్ల మండల పరిషత్ అధ్యక్షులు (ఇన్‌ఛార్జి ఎంపిపి)గా పరిమళ మనీషా శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో జమ్మలమడక ఎంపీటీసీ, వైస్ ఎంపీపీగా ఉన్న మనీషాను ఇన్‌ఛార్జి ఎంపీపీగా నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో ఉత్తర్వులను ఆమెకు ఎంపీడీవో ఫణీంద్ర అందజేశారు. అనంతరం మనిషాను టిడిపి నాయకులు ఎం.పెదవెంకట్రామిరెడ్డి, జి.శ్రీనివాసయాదవ్, జె.అక్కిరెడ్డి, జి.సత్యనారాయణరెడ్డి సన్మానించారు.

ఎస్సీ, ఎస్టీలకు నేడు ప్రత్యేక గ్రీవెన్స్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో శనివారం ఉదయం 10 గంటలకు ఎస్సీ, ఎస్టీల కోసం ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా వర్గాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలిచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

అచ్చంపేట జెడ్‌పి పాఠశాల వజ్రోత్సవాలు ప్రారంభం

తుమ్మేపల్లి శ్రీరాములు జెడ్‌పి పాఠశాలగా కొనసాగించాలని పూర్వ విద్యార్థుల తీర్మానం

ప్రజాశక్తి - అచ్చంపేట

ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత స్థాయికి ఎదగటానికి కారణమైన అచ్చంపేటలోని తుమ్మేపల్లి శ్రీరాములు జెడ్‌పి పాఠశాల 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వజ్రోత్సవాలను పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసమూర్తి, కార్యదర్శి పాపిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 1950లో వెనుకబడిన మండలంగా ఉన్న అచ్చంపేటలోని వారు చదువుకోవాలంటే 30 కిలోమీటర్ల దూరంలోని సత్తెనపల్లికి వెళ్లాల్సి వచ్చేదని, ఆ రోజుల్లో అచ్చంపేట గ్రామానికి చెందిన తుమ్మేపల్లి శ్రీరాములు రూ.10 వేలు డిపాజిట్ చేసి అచ్చంపేటలో జెడ్‌పి పాఠశాలను ఏర్పాటు చేయటానికి ఐదున్నర ఎకరాలు తన సొంత స్థలాన్ని ప్రభుత్వానికి ఇచ్చి సొంత నిధులతో పాఠశాల ఏర్పాటు చేశారన్నారని తెలిపారు. అప్పటివరకు తన ఇంటిలోనే పాఠశాలను ఏర్పాటు కొనసాగించారని చెప్పారు. అటువంటి దాత పేరుతో ఉన్న పాఠశాలకు నేడు జడ్పీ పాఠశాలగా కొనసాగటంపై సరికాదని, ఎంతోమందికి వారి జీవితాలకు పునాదివేసిన పాఠశాల ఆ రోజుల్లోనే స్థలాన్ని, తన ఆస్తిని విద్యార్థుల అభివృద్ధికి కృషిచేసిన తుమ్మేపల్లి శ్రీరాములు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా కొనసాగించాలని కోరారు. ఈ మేరకు తీర్మానాన్ని పూర్వ విద్యార్థుల సంఘం ఆమోదించింది. పాఠశాల పూర్వ విద్యార్థి అయిన రాష్ట్ర సచివాలయ ఉద్యోగి కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వెనుకబడిన కులాలు చదువుకు దూరమవుతున్న తరుణంలో పాఠశాలను స్థాపించి ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తిగా ఎంతో గర్వంగా ఉందన్నారు. శ్రీరాములు ఏర్పాటు చేసిన భవనం శిథిలావస్థకు చేరడంతో కూల్చివేయాలని అధికారులు ఆలోచన చేస్తుంటే తాము చదువుకున్న పాఠశాల పూర్వ విద్యార్థుల మరమ్మతులు చేయించామని చెప్పారు. పాఠశాలకు ఆర్వో ప్లాంట్, భోజన షెడ్డునూ పూర్వ విద్యార్థులే ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పాఠశాల విషయాన్ని విద్యాశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి టిఎస్ఆర్ జెడ్‌పి పాఠశాలగా రికార్డుల్లో నమోదయ్యేలా కృషి చేస్తామన్నారు. ఇక్కడ చదివిన ఎంతోమంది హెచ్‌ఎంలుగా, ఉపాధ్యాయులుగానూ పనిచేస్తున్నారని గుర్తు చేసుకున్నారు. వజోత్సవ ముగింపు వేడుకలు వచేచేడాది ఫిబ్రవరిలో ఘనంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం తుమ్మెపల్లి శ్రీరాములు వారసులను పూర్వ విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని అయిన మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.శకుంతల, ఎంఇఒ ఏకుల ప్రసాద్, హెచ్‌ఎం శ్రీకళ్యాణి, ఉపాధ్యాయులు వి.లక్ష్మీనారాయణ, ఎం.ప్రభాకర్, ఎస్.ప్రకాశం, జి.సతీష్, ఎ.మహేశ్వరావు, కె.కోటేశ్వరరావు, వి.కిషోర్ పాల్గొన్నారు.

వజ్రోత్సవ ర్యాలీలో పూర్వ విద్యార్థులు

మంచినీళ్లు అడిగితే కేసులా..?

మందడంలో డిఎస్‌పి కార్యాలయం వద్ద మాట్లాడుతున్న సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి

- రాజధానిలో దళితులపై అక్రమ కేసును తక్షణమే తొలగించాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం మందడంలో మంచినీళ్లు సక్రమంగా సరఫరా చేయమని ఆందోళన చేసిన దళితులు,పేదలపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దారుణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు అన్నారు. మందడం గ్రామంలోని దళితవాడలో పలు వీధులలో గత పది రోజుల నుండి మంచినీటి సరఫరా నిలిచిపోయింది. అడపా దడపా నీరు ఇచ్చినా, మురికి నీరు వస్తోంది. తాగటానికి మంచి నీరు దొరకటం లేదని స్థానిక దళితులు అధికారుల దృష్టికి పలుసార్లు తీసుకువచ్చినా ఫలితం లేకుండా పోయిందని బాబురావు చెప్పారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పంచాయితీ, సిఆర్‌డిఎ అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ నీటిని అందించటం లేదని అన్నారు. మంచినీరు అందించాలని కోరుతూ స్థానిక దళితవాడలోని పేదలు, మహిళలు, దళితులు పార్టీలకతీతంగా ఆందోళన నిర్వహించారని, సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఆందోళన చేశారనే నెపంతో 28 మందిపై పోలీసులు అక్రమ కేసు నమోదు చేయడం దారుణమని అన్నారు. తుళ్లూరు పోలీసులు బిఎన్‌ఎస్ సెక్షన్ 189(2), 127(2), రెడ్ విత్ 190 ప్రకారం క్రైమ్ నెంబర్.120/2025, ఎఫ్ఐఆర్ నమోదు చేశారని చెప్పారు. దళితులు, దళిత మహిళలపై కేసులు నమోదు చేశారని, వీరిలో అత్యధిక మంది టిడిపి కార్యకర్తలని, సిపిఎం, వైసిపి కార్యకర్తలు కూడా కేసు మోపబడిన వారిలో ఉన్నారని బాబురావు వివరించారు. గడ్డం కృష్ణ (సిపిఎం),కోలేటి మహేష్ (వైసిపి), టిడిపి కార్యకర్తలు బేతపూడి సత్తయ్య, ఎడ్లూరు యోబు, కొండేటి శిరీష, నిర్మలాదేవి, గడ్డం పాప, గడ్డం సూరమ్మ, మరో 20 మందిపై ఈ కేసు నమోదు చేయటం శోచనీయమన్నారు.గత వైసిపి ప్రభుత్వం అమరావతిలోని రైతులు, కూలీలు, పేదలపై అనేక అక్రమ కేసులు మోపింది. కూటమి ప్రభుత్వం ఆ కేసులను ఎత్తివేస్తానని హామీ ఇచ్చింది. ఒక కేసు మినహా మిగిలిన కేసులు ఎత్తివేయలేదని, పాత కేసులు ఎత్తివేయకపోగా ప్రజా సమస్యలపై ఆందోళన చేస్తున్న అమరావతి ప్రాంత ప్రజల పైన, దళితులు, మహిళల పైన కూటమి ప్రభుత్వం హయాంలో కేసులు నమోదు చేయటం బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి, హోం మంత్రి జోక్యం చేసుకుని అక్రమ కేసును ఎత్తివేయాలని కోరారు. ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోకపోగా, ప్రజాస్వామ్యయుతంగా ఆందోళన చేస్తున్న స్థానిక ప్రజలపై కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమో పాలకులు,అధికారులు ఆలోచించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ పెద్దలు కూడా స్పందించాలి.ఈ అక్రమ కేసునే కాకుండా, గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను కూడా పూర్తిగా తొలగించాలన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు.

కేసును ఎత్తివేయాలి : డిఎస్‌పికి సిపిఎం, కెవిపిఎస్ నాయకుల వినతి

జూన్ 24వ తేదీన రాజధాని లోని మందడం గ్రామ దళితులు, మహిళలు మంచినీరు సక్రమంగా సరఫరా చేయాలని కోరుతూ ఆందోళన చేసిన సందర్భంగా తుళ్లూరు పోలీసులు పెట్టిన కేసును ఎత్తివేయాలని సిపిఎం, కెవిపిఎస్ నాయకులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మందడంలో డిఎస్‌పి తుపాకుల మురళీకృష్ణను సిపిఎం, కెవిపిఎస్ రాజధాని డివిజన్ కార్యదర్శులు ఎం.రవి, జె.నవీన్ ప్రకాష్‌లు కలిసి మాట్లాడారు. అనంతరం రవి మాట్లాడుతూ మందడం మహిళలపై పెట్టిన కేసును ఎత్తివేయాలని చేసిన విజ్ఞప్తికి డిఎస్‌పి సానుకూలంగా స్పందించారని చెప్పారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి గురించి వివరిస్తూ, కృష్ణానది చెంతనే ఉన్నా రాజధాని అమరావతిలో మందడంతో పాటు పలు గ్రామాలలో మంచినీటి సమస్య ఉందని అన్నారు. మంచినీటి సమస్యకు శాశ్వత ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆర్ డబ్ల్యు ఎస్ ,సి ఆర్ డి ఎ అధికారులు స్పందించి రాజధాని గ్రామాలలో మంచినీటి సరఫరాకు తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు. ఇప్పటికే రాజధాని గ్రామాలకు వేలాది మంది వలస కార్మికులు వస్తుండటంతో రానున్న కాలంలో మంచినీటి సమస్య మరింత తీవ్రమవుతుందని అన్నారు. అయినవోలులో కొండవీటి వాగు నుంచి వచ్చిన నీటిని నిల్వ చేసుకొని మంచినీరుగా వాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, అనంతవరం గ్రామంలో మూడు రోజులకు ఒకసారి తాగునీరు సరఫరా అవుతుందని చెప్పారు. నేలపాడు, శాఖమూరు గ్రామాలకు రాజధాని కోర్ క్యాపిటల్ పైప్ లైన్ నుంచి తాగునీరు అందించాలని అన్నారు. రాజధాని గ్రామాలలో నివాసిత ప్రాంతాలలో రోడ్లు, డ్రెయినేజీ, మంచినీరు లాంటి మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలన్నారు. డిఎస్‌పిని కలిసిన వారిలో రవి, నవీన్ ప్రకాష్, మందడం మహిళలు ఉన్నారు.

మాట్లాడుతున్న నన్నపనేని శివాజీ

ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం : సిపిఎం

ప్రజాశక్తి - పెదకాకాని

స్థానిక సుందరయ్య కాలనీ, స్వర్ణపురి కాలనీ, ఎస్టీ కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, వడ్డెర కాలనీ వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు పోరాటం చేస్తామని సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. శుక్రవారం సుందరయ్య కాలనీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కాలనీల వాసులు దశాబ్దాలుగా ప్రభుత్వ స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవిస్తున్నారని, ప్రభుత్వాలు మారుతున్నా వారికి ఇంటి పట్టాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు అందరికీ ఇళ్ల పట్టాలిస్తామని, ఇల్లు లేని వారికి గ్రామాలలో అయితే మూడు సెంట్లు పట్టణాలలో రెండు సెంట్లు స్థలం ఇస్తానని వాగ్దానాలు చేసిందని నేడు అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న వాటి గురించి ఆలోచించడం లేదన్నారు. రేషన్ కార్డు జారీ విధానంలో అవకతవకులు ఉండటంతో తల్లికి వందనం లాంటి పథకాలు చాలామందికి అందలేదు అన్నారు. ఇళ్ల పట్టాల సాధన కోసం ఇళ్ల స్థలాల కేటాయింపు కోసం అందరం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి.బాబురావు, బురదగుంట సాంబయ్య, యు.శివయ్య, కె.సత్యనారాయణ, వెంకటరమణ, ఎం.వెంకాయమ్మ, ఎస్.కె.మస్తానమ్మ, ఎ.నాగేశ్వరరావు, పి.నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

హామీలే తప్ప అమలెక్కడ..

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్రంలో టిడిపి కూటమి పాలన సంవత్సరం పూర్తయినా గాని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని సిపిఎం గుంటూరు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో 'కార్పొరేట్లకు వరాలు.. పేదలకు శాపాలు' అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి పాలనలో సామాన్యులకు సంక్షేమం పథకాలు అందడం లేదని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇవ్వడం లేదని అన్నారు. కూటమి పాలన కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పి.బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, పట్టణ నాయకులు ఎం.చలపతిరావు, ఎం.నాగేశ్వరావు, కె.శ్రీనివాసరావు, జె.బ్రాహ్మణి, ఎస్.గణేష్, పి.రామచంద్రరావు పాల్గొన్నారు.

29న రత్నాల చెరువులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - మంగళగిరి

మాట్లాడుతున్న డాక్టర్ సాయిప్రసాద్

రత్నాల చెరువులోని కళ్యాణ మండపంలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తు న్నట్లు ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కెవిఎస్ సాయిప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శిబిరంలో వివిధ రంగాలలో నిపుణులైన ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్ష చేసి, ఉచితంగా మందులు ఇవ్వబడుతుందని తెలిపారు. ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ డి.ఎస్.రాజు నాయుడు పాల్గొంటారన్నారు. మంగళగిరి రీజియన్ కన్వీనర్ వి.వి.ప్రసాద్ సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక మంగళగిరి రీజియన్ నాయకులు సిందే బాలకృష్ణ పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి - మంగళగిరి

మాట్లాడుతున్న సిపిఎం పట్టణ కార్యదర్శి జవహర్‌లాల్

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు, రైతు సంఘాల ఆధ్వర్యంలో జులై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెకు మంగళగిరి సిపిఎం పట్టణ కమిటీ మద్దతు తెలియజేస్తున్నట్లుగా ఆపార్టీ పట్టణ కార్యదర్శి వివి జవహర్‌లాల్ తెలిపారు. శుక్రవారం మంగళగిరి సిపిఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం ఎస్.ఎస్.చెంగయ్య అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జవహర్‌లాల్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ తీసుకురావడం జరిగిందని అన్నారు. వీటికి వ్యతిరేకంగా జరిగే సమ్మెలో మంగళగిరి పట్టణంలో సిపిఎం సభ్యులు, సానుభూతి పరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 16 వేల కోట్ల రూపాయలు విద్యుత్తు బారాలను విద్యుత్తు వినియోగదారులపై వేయడం సబబు కాదన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించాలని చూస్తున్నారని వీటికి వ్యతిరేకంగా విద్యుత్ వినియోగదారులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు జె.వి. రాఘవులు, పి.బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, నాయకులు ఎం.చలపతిరావు, కె.శ్రీనివాసరావు, ఎం.నాగేశ్వరరావు, పి.రామచంద్రరావు, జె.బ్రాహ్మణి, ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పునరుద్ధరించాలని పారిశుధ్య కార్మికుల ఆందోళన

ప్రజాశక్తి - తుళ్లూరు

అర్జీ ఇస్తున్న రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి

జీతాల పెంపుతో పాటు నిలిపివేసిన అమరావతి సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతూ రాజధాని ప్రాంత పారిశుధ్య కార్మికులు ఆందోళన చేపట్టారు. శుక్రవారం స్థానిక సిఆర్‌డిఎ ప్రాంతీయ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులందరికీ రాష్ట్రంలో రూ.21వేల జీతం ఇస్తూ రాజధాని అమరావతి నగరంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు మాత్రం రూ.12వేలతో సరిపెట్టడం అన్యాయమని అన్నారు. జీతాలు సరిపోక సగానికి సగం మంది పారిశుధ్య కార్మికులు పారిశుధ్య విధులు మానేశారని అన్నారు. రూ.21 వేల జీతం, నిలిపివేసిన సామాజిక పెన్షన్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ రాజధాని అమరావతిలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాల విషయంలో లేబర్ డిపార్ట్ మెంట్ జోక్యం చేసుకోవాలని కోరారు. వెంటనే కార్మికుల జీతాల పెంపుదలకు ప్రభుత్వం అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో రాజధాని ఏరియా పారిశుధ్య కార్మిక సంఘం కార్యదర్శి కుంభా గోపిరాజు, సంఘం నాయకులు లేళ్ళ సుఖవేణి, నల్లగొండ వీర్లంకమ్మ, మేకల మేరీ, జెట్టి లక్ష్మీ, తిరుపతమ్మ,, వి.బుజ్జి, శిరీష, సిఐటియు నాయకులు పేరం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

రోగితో మాట్లాడుతున్న ఢిల్లీ ఏబీడీఎం అధికారి

యుపిహెచ్‌సిని సందర్శించిన ఢిల్లీ ఏబీడీఎం అధికారి

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక గణపతినగర్లోని ఇందిరానగర్ యపిహెచ్‌సిని ఢిల్లీ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ జాయింట్ సెక్రెటరీ అండ్ మిషన్ డైరెక్టర్ కిరణ్ గోపాల్ వస్కా శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్లో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ (ఈహెచ్ఆర్) నమోదు, ఐదు రకాల లాగిన్స్‌ను, ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఎకౌంటు ఐడీలు ఎలా చేస్తున్నారనే విషయాలను హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హెల్త్ సెంటర్లోని వైద్య సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఏబీడియం స్టేట్ మోడల్ ఆఫీసర్ బీవీ రావు, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సుస్మిత, స్టేట్ టీం మేనేజర్ యశ్వంత్ ఆయన వెంట ఉన్నారు.

206వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశ క్తి - తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు న్యాయంగా రావలసిన బకాయిల కోసం ఎసి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు శుక్రవారం నాటికి 206వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో షైక్ ఇమాంబీ, వైరమాదేవి, ఈ సారమ్మ, ఎంశివకుమారి టీ దుర్గాభవాని కూర్చున్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, కూరపాటి స్టీవెన్, షేక్ ఇస్మాయిల్, షేక్ సుభాని, వై.సాంబశివరావు, బి.సూర్యప్రకాశ రావు, ఆర్.ఇజ్రాయిల్, కె.హగ్గయ్య, బాషా, డినాగేశ్వరావు, యహెూషువ, ఎం.గురవయ్య మరియు మహిళలు పాల్గొన్నారు.

రక్తదానం చేసిన వారికి పండ్లు అందజేస్తున్న రామ శేషగిరిరావు

రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం పల్నాడు జిల్లా రెస్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరిగింది. ఈ రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన తహశీల్దార్ బి.నిర్మల మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని అన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. ఆపదలో ఉన్న వారి జీవితాలను కాపాడవచ్చునని అన్నారు. రక్తదానం చేయడం వలన ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండవని అన్నారు.ఈ శిబిరం ఏర్పాటుకు సహకరించిన వారికి కతజ్ఞతలు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో 26 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ కె.మ్యాథ్యూబాబు, జిల్లా రెడ్ క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ కె.ఎన్.వి.శ్రీనివాసగుప్తా, కోశాధికారి డాక్టర్ నంద్యాల రాం ప్రసాద్ రెడ్డి, విఆర్ఓలు, గ్రామ కార్యదర్శులు, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షనర్స్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీవిజన్ కంటి ఆసుపత్రి నరసరావుపేట వారి సహకారంతో పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం నిర్వహించబడింది. ఈ శిబిరంలో అనేకమంది పెన్షనర్స్ కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన పెన్షనర్స్‌కు వారే నరసరావుపేట నుండి కారు ఏర్పాటు చేసి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేస్తామని ఆసుపత్రి యాజమాన్యం వారు తెలిపారు. పెన్షనర్స్ సేవలను గుర్తించి పది కుర్చీలను వితరణగా అందజేశారు. ముఖ్య అతిథిగా నరసరావుపేట నుండి వచ్చిన సత్యనారాయణ జిల్లా నాయకులు ఈహెచ్ఎస్ ఇన్కమ్ టాక్స్ గురించి వివరించారు. కార్యక్రమం లో అధ్యక్షులు జక్కుల లక్ష్మీనారాయణ, జనరల్ సెక్రటరీ కెబిఆర్‌జె ప్రసాద్, పోతు లూరయ్య మురహరిరావు, అంకాల ప్రభుదాసు చంద్రయ్య, మల్లేశ్వరరావు, రామకోటయ్య, సూర్యనారాయణ నాసరయ్య, నాగవర్ధన్, మొహిద్దిన్ అంతయ్య, జగన్నాథ నాయుడు, లియో రాజు,వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.టాటా ఇన్సూరెన్స్ మేనేజర్ త్రివేణి వారి సంస్థల గురించి, ఆదాయాన్ని పొందే విధానాన్ని గురించి తెలియజేశారు

ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ఎన్‌సిసి విభాగం ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి గ్రామ పరిధి లోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (ఐడిపిఎస్) లో శుక్రవారం ఎన్.సి.సి విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ ఫులేకర్ తెలిపారు. విద్యార్థులకు శారీరక, మానసిక వికాసం కోసం అనేక కార్యకలాపాలను అందించేందుకు స్కూల్ యాజమాన్యం 2025-26 శిక్షణా సంవత్సరానికి గాను విద్యార్థులను ఎన్‌సిసి క్యాడెట్లుగా ఎంపిక చేశామన్నారు. శారీరక, మానసిక అర్హత, రాత పరీక్షల ఆధారంగా ఎంపిక ప్రక్రియను నిర్వహించినట్లు ఆమె తెలిపారు. కార్యక్రమానికి 23 ఆంధ్రా బెటాలియన్ ఎన్.సి.సి నుండి సుబేదార్ రవీంద్ర, హవల్దార్ సంషేర్ సింగ్, ఐడిపిఎస్ ఛైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, డైరెక్టర్ నాగోతు సబిత, ఎన్.సి.సి ఆఫీసర్ మేజర్ బిఎస్ఆర్.కె రాజు, స్కూల్ ఎన్.సిసి కేర్‌టేకర్ ఎం. భూపతి పాల్గొన్నారు.

పదవులు బాధ్యతతో నిర్వర్తించాలి : ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

ప్రజాశక్తి - వెల్దుర్తి

ప్రజలు అందించిన పదవులను బాధ్యతతో నిర్వర్తించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధరణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మండల పరిధిలో జరిగిన అభి వృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులు సభకు వివరించారు. అనంతరం నూతనంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అలుగు మల్లి సంజీవ్‌రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పాలన అందించాలని సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి, గ్రౌండ్ లెవల్ పరిష్కరిస్తే వారికి ఎమ్మెల్యే వద్దకు వచ్చే పని ఉండదని అన్నారు.

పార్టీలకతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!

మాజీ ఎమ్మెల్యే దుర్గాంబ హయంలో జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తీసుకొచ్చి.., అనేక గ్రామాలకు సాగు, తాగు నీరు అందించిందని, అటువంటి ప్రాజెక్ట్‌ను రైతులు పార్టీలకు అతీతంగా కాపాడుకోవాలని కోరారు. దశాబ్ధాల నాటి కల వరికపూడిశెలను నిర్మించి తీరుతామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 130 గ్రామాలకు తాగునీరు అందించే మెగావాటర్ గ్రిడ్‌ను మననియోజకవర్గంలో చేపడుతున్నామని వెల్లడించారు. రూ.850 కోట్లతో నాగార్జున సాగర్ మేకల గొంది వద్ద హెవీ మోటర్స్‌తో, స్టోరేజ్ వాటర్ ట్యాంకులతో భారీ నిర్మాణాలు చేపట్టి.., వాటి ద్వారా మరో రెండు నియోజక వర్గాలకు తాగునీటిని ఇక్కడి నుంచే అందించబోతున్నామన్నారు. సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోల్డ్ లోన్ రైతుల సమస్యను సత్వరమే పరిష్కరించండి

2వ రోజు ఆందోళన చేస్తున్న గోల్డ్ లోన్ రైతులు

ప్రజాశక్తి - క్రోసూరు

ఆంధ్రప్రదేశ్ రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో దొడ్లేరు సిజిజిబి బ్యాంక్ ముందు గోల్డ్ లోన్ రైతులు 2వ రోజు ఆందోళన చేయడం జరిగింది. కౌలు రైతుసంఘం పల్నాడు జిల్లా కమిటీ సభ్యుడు తిమ్మిశెట్టి.హనుమంతరావు మాట్లా డుతూ దొడ్లేరు సిజిజిబి బ్యాంకులో జరిగిన బంగారం అవకతవకలపై విచారణ జరిపించి రైతులకు మేలు చేయాలని, రెండు సంవత్సరాల నుండి ఆందోళన చేస్తున్నప్పటికీ నేటికీ సమస్యను పూర్తిగా పరిష్కరించలేదని, ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. దాదాపు 22 నెలల నుండి రైతులు ఆందోళన చేస్తు న్నప్పటికీ, అటు బ్యాంకు అధికారులు, ఇటు పోలీసు వారు సమస్యను పూర్తిగా పరిష్కరించలేదని అన్నారు.

నాకు న్యాయం జరగలేదు

- యర్రంశెట్టి వీరయ్య , దొడ్లేరు గ్రామం

తన బంగారం నష్టపరిహారం విషయంలో బంగారం తూకం కూడా తగ్గించి చెప్పిన నేపథ్యంలో 2019 సం॥లో నేను బంగారం గురించి వివరాలు తమ బ్యాంకు నందు నమో దు చేయించి, రాయించుకున్నానని చెప్పినప్పటికీ బ్యాంకు మేనేజర్ వీలు కాదని నిర్లక్ష్యం చేస్తున్నారు. దయ చేసి ఆ పాత రికార్డు చూసి బంగారాన్ని బట్టి ఎస్టిమేట్ వేసి నష్టపరిహారం ఇవ్వండి అని ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్పటికీ , లేదు మాకు వీలు కాదని చెప్పి సమస్య పరిష్కారం చేయకుండా, వడ్డీ కూడా కట్టించుకుని బ్యాంకు మేనేజర్ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు.

అప్రైజర్ నాగార్జున మోసం చేశాడు

తరిమెళ్ళ శేషారావు , కొండూరు గ్రామం

తన దగ్గర ఉన్న 24 గ్రాముల కాసులు దండ అప్రైజర్ నాగార్జున బ్యాంకులో నమోదు చేయకుండానే, రసీదు రాయించుకుని తమ చేత సంతకం పెట్టించుకుని రూ.60వేలు చేతికి ఇచ్చి మోసం చేశాడని వాపోయారు.. ఈ విషయమై బ్యాంకు వారిని సంప్రదించగా మా రికార్డులో ఎక్కడా కూడా నమోదు చేయలేదు. కాబట్టి మీ సమస్య పరిష్కారం చేయడం వీలు కాదని చెప్పడంతో ఆందోళనగా ఉంది.

ఏటీఎం మోడల్ సాగుతో నిరంతర ఆదాయం

ప్రజాశక్తి-ఈపూరు

ప్రకతి వ్యవసాయ విధానంలో ఏటీఎం మోడల్ పద్ధతుల్లో పంటలను సాగు చేస్తే నిరంతర ఆదాయం పొందవచ్చని పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె అమల కుమారి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ రైతు మద్దం ఆదిలక్ష్మి ఏటీఎం మోడల్ విధానంలో సాగుచేసిన పంటను ఆమె శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మోడల్‌లో భూమిని చదునుగా చేసి నాలుగు అడుగుల వెడల్పు, బెడ్లుగా ఒక అడుగు నీటి కాలువగా ఏర్పాటు చేసి 100 కేజీలు ఘన జీవామతం బెడ్స్ పై వేసి అనంతరం విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి బెడ్లపై 18 రకాల దుంప జాతి, తీగజాతి, ఆకుకూరలు, కూరగాయలు, బోర్డర్ క్రాప్‌గా మొక్కజొన్న వేశామన్నారు. ఈ విధానం ద్వారా రైతుకి 30 రోజుల నుండి ఆకుకూరలు, దుంపజాతి, తీగజాతి, కూరగాయల ద్వారా నిరంతర ఆదాయం లభిస్తుందన్నారు. ఈ రకమైన సాగు ద్వారా చీడపీడల ఉధృతి తక్కువగా ఉండటంతో పాటు భూమి సారవంతం అవుతుందని భూమికి ఉత్పాదక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిపిఎంయు, వినుకొండ డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పంటను పరిశీలిస్తున్న అమలకుమారి, అధికారులు

పొగాకు ఉత్పత్తులు వలన నోటి క్యాన్సర్

పజాశక్తి - సత్తెనపల్లి రూరల్

యవ్వనప్రాయంలో పొగాకు ఉత్పత్తులు వాడటం వలన ఊపిరితిత్తులు, నోటి క్యాన్సర్ భారిన పడే అవకాశం ఉందని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కవిత విద్యార్థులకు సూచించారు. శుక్రవారం సత్తెనపల్లి మండలం ఫణిధం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఫణిదం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ఉత్తమ విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ కవిత మాట్లాడుతూ పొగాకు, దాని ఉత్పత్తులను వినియోగించుట వలన కలిగే అనర్థాలను గూర్చి విద్యార్థులకు అవగాహన కల్పించారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఎ.. పద్మ లత మాట్లాడుతూ గ్రామస్థాయిలో మహిళా సంఘాలు, స్వయం సహాయక బృందాలు, గ్రామ కమిటీలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాల కమిటీలు ప్రజలకు పొగాకు వాడటం వలన కలిగే అనర్థాలను తెలియజేసి అవగాహన కల్పించి పొగాకు రహిత గ్రామానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులు దార్ల గోపీచంద్, వలేటి లాస్య, కొల్ల జితేంద్ర ఫణిలకు వైద్య ఆరోగ్యశాఖ తరపున ప్రశంసాపత్రం, స్కూల్ బ్యాగ్‌లు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, చక్రవర్తి, లాకు పిచ్చయ్య ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారం వేదిక (టిజిఆర్ఎస్) కార్యక్రమన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని ప్రజల నుండి ఎమ్మెల్యే 127 వినతి పత్రాలను అందుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాల నుండి ఎక్కువగా ఇంటి స్థలాలు, పింఛన్ వంటి వినతిపత్రాలు వస్తున్నాయని తెలిపారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేలా ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. కార్య క్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక నరసరావుపేట సెంటర్లో సిపిఐ కార్యాలయంలో ఆర్టిసి ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జరిగిం ది. ఈ సమావేశానికి రాష్ట్ర నాయకులు హాజరై డిపో సమస్యల గురించి చర్చించారు. అనంతరం డిపోప్రెసిడెంట్ గాపికృష్ణ (డ్రైవర్), సెక్రెటరీగా అద్దంకి వరప్రసాద్‌తో పాటుగా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డిపోసభ్యులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి - క్రోసూరు

పల్నాడు జిల్లాలో శుక్రవారం గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల క్రోసూరులో జాబ్ డ్రైవ్‌ను నిర్వహించారు. నైపుణ్యాభి వృద్ధి అధికారి ఈ. తమ్మాజి రావు మాట్లాడుతూ జాబ్ మేళాలో0 కంపెనీలు పాల్గొనగా 225 మంది హాజరయ్యారన్నారు. అందులో 88 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని తెలిపారు. జాబ్ మేళాకు విచ్చేసిన ముఖ్యఅతిథి, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.వి. రమాదేవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ వారు ఈ జాబ్ మేళాను క్రోసూరులో నిర్వహించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ సిబ్బంది జిల్లా ఉపాది కల్పన అధికారి యం. రవీంద్ర నాయక్, గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల స్కిల్ హబ్ కోఆర్డినేటర్ బి.అంజి రెడ్డి, కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మృతి చెందిన అంకంరావు

రైలు కిందపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సత్తెనపల్లి రైల్వేస్టేషన్ రంగాకాలనీ సమీపంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన జడల అంకమ్మరావు (45)గా పోలీసులు గుర్తించారు. ప్రమాదవశాత్తు రైల్లో నుంచి జారి పడి మృతి చెందాడా లేక ఆత్మహత్య చేసుకున్నాడనే విషయాలు తెలియాల్సి ఉంది. అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పట్టాలపై ఉండటం గమనించిన లోకోపైలట్ స్టేషన్ సూపరింటెండెంట్‌కు సమాచారం ఇచ్చారు. స్టేషన్‌మాస్టర్ రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుని జేబులో లభించిన టిడిపి సభ్యత్వం కార్డు ఆధారంగా మృతుడు చిలకలూరిపేటకు చెందిన అంకంరావుగా పోలీసులు గుర్తించారు. రైల్వేపోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాడికొండలో తీరని మంచినీటి కష్టాలు

ప్రజాశక్తి - తాడికొండ

తాడికొండ గ్రామంలో మంచినీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతల భాస్కర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 40 వేల జనాభా కలిగిన గ్రామానికి 10 రోజులకు ఒకసారి కూడా మంచినీరు అందడం లేదని ఆయన అన్నారు. 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణా నది నుంచి నీళ్లు సక్రమంగా రావడం లేదని ఆయన అన్నారు. నీళ్లు వచ్చినా కరెంటు ఉండడం వల్ల మోటర్ లేని వాళ్లకు నీరు సరిగా అందడం లేదని మోటార్ ఉన్నవాళ్లకు మాత్రమే నీళ్లు అందుతున్నాయని ఆయన అన్నారు. కరెంటు లేకుండా అరగంట నీళ్ళు ఇవ్వడం వలన మోటర్ లేని వాళ్లకు నీరు అందుతున్నాయని ఆ ప్రకారం కాకుండా నీళ్లు వచ్చినప్పుడు కరెంటు ఉండడంతో పేదవారికి నీళ్లు ఉండడం లేదని ఆయన అన్నారు. మినరల్ వాటర్ వాడటం వలన అనేకులకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కృష్ణ నది నీరు తాగడంతో ఎటువంటి సమస్యలు లేకపోవడంతో ప్రజలందరూ ఆ నీటిపైనే ఆధారపడాల్సి వస్తుందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీటి సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలకు ఇబ్బంది లేకుండా మంచినీరు అందించాలని ఆయన కోరారు.

పాడి రైతులతో మాట్లాడుతున్న డివిల్‌పిఓ, ఎంపిడిఓ

పేడ దిబ్బలు ఇస్తే వర్మీ ఎరువులు ఇస్తాం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

పాడి రైతులు పేడ దిబ్బలు పంచాయతీ వారికి ఇస్తే వారికి రెండు వందల కేజీల వర్మీ కంపోస్ట్ ఎరువు ఉచితంగా ఇస్తామని డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం తిక్కిరెడ్డి పాలెం, ప్రత్తిపాడు గ్రామాలలో ఆయన పర్యటించారు. గేదెలు ఉన్న రైతులను కలిసి వారితో మాట్లాడారు. పాడి రైతులు పేడ దిబ్బలు రోడ్ల మీద వేయకూడదు వేస్తే చర్యలు ఉంటాయని సొంత స్థలాలు ఉంటే అందులో వేసుకోవాలని సూచించారు. అట్లాగే పేడ దిబ్బలు స్వచ్ఛ సంపద కేంద్రాలకు తరలిస్తే వారికి రెండు వందల కేజీల వర్మీ కంపోస్ట్ ఎరువు ఉచితంగా ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శివపార్వతి, డిప్యూటీ మండల పరిషత్ అధికారి షేక్.షఫీ, ఇన్‌చార్జ్ కార్యదర్శి షేక్ ఖాజా వలి స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - పెదకాకాని

మురుగు కాలువ పనులు పరిశీలిస్తున్న అధికారులు

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వెంకట కృష్ణాపురం గ్రామంలో జరుగుతున్న కచ్చ డ్రైన్ పూడికతీత, మురుగు నీటి పారుదల పనులను ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తడి చెత్త, పొడి చెత్త వేరు చేయాలని, చెత్తను చేయడం వల్ల కలిగే ఉపయోగాలను గ్రామ ప్రజలకు వివరించారు. అనంతరం చెత్త నుండి వచ్చే సంపద కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఎ.శ్రీదేవి, సర్పంచ్ ధూళిపాళ్ల వెంకటేశ్వర్లు, పంచాయతీ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి మండలం నవులూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కుల ను టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. నవులూరు గ్రామానికి చెందిన ఆలా పెద గంగరాజుకు రూ. 40,350, తెల్లమేకల లక్ష్మి తిరుపతమ్మకు రూ. 35,000 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు అందజేశారు. మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నాయకులు లబ్దిదారునికి ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు, పార్టీ నాయకులు కట్టెపోగు ముత్యయ్య, మర్రి ఏసుబాబు, కొత్త శ్రీనివాసరావు, తెల్లమేకల నాగేశ్వరరావు, పేరుబోయిన వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేజండ్లలో పారిశుద్ధ్య నిర్వహణను పరిశీలించిన సీఈవో

ప్రజాశక్తి - చేబ్రోలు

పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలిస్తున్న సిఈఓ జ్యోతిబసు

మండలంలోని వేజెండ్ల గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతిబసు శుక్రవారం పరిశీలించారు. మురుగునీటి పారుదల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి పంచాయతీ నిర్వహిస్తున్న ఘనవ్యర్థాల సేకరణ గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ ఇంటి నుండి వెలువడే వ్యర్థాలను నేలపై ఎక్కడా పడవేయకుండా , డబ్బాలలో తడి పొడి చెత్తలుగా వేరు చేసి పంచాయతీ సిబ్బందికి ఇవ్వాలని గ్రామ ప్రజలను కోరారు. పంచాయతీ కార్మికులు, హరిత రాయబారులతో ఆయన మాట్లాడారు. చెత్తను ఎన్ని రకాలుగా సేకరించాలి? ఎందుకు సేకరించాలి? ప్రభుత్వ విధానంపై సిబ్బందికి వివరించి పారిశుద్ధ్య విషయంలో కచ్చితంగా పాటించవలసిన అంశాలను వివరించారు. అనంతరం ఆయన అధికారులకు, సిబ్బందికి పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించేందుకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ జువ్వ హైమావతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఉషారాణి, ఇన్‌చార్జి ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కె.శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు ఎస్.వేణుగోపాలరావు, వి.శిరీష, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

రైతులు బిల్లులు భద్రపరచండి

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆర్.విజయబాబు

విత్తన ధాన్యం కొనుగోలు చేస్తున్న రైతులు బిల్లులు మరియు ట్యాగ్ భద్ర పరచుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆర్.విజయబాబు కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విత్తనాలు సక్రమంగా మొలక ఎత్తకపోవడం దిగుబడి తగ్గటం లాంటి సంఘటనలు చోటు చేసుకున్నప్పుడు నష్ట పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ధ్రువీకరించిన కంపెనీ విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని అదేవిధంగా లైసెన్సు పొందిన విక్రయ దారుని నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. అధిక దిగుబడి నిచ్చే నాణ్యమైన పంట దిగు బడికి నాణ్యమైన విత్తనాలను మాత్రమే ఉపయోగించాలి అన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి భూమి నాణ్యత తెలుసుకోవడం ఎంతైనా అవసరం అన్నారు. విత్తనాలు విత్తే ముందు రైతులు మొలక శాతాన్ని పరిశీలించాలన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ క రైతులు అధికంగా అడుగుతున్న బిపిటి 5204 రకం విత్తనాలు 352 క్వింటాళ్లకు ఇండెంట్ పెట్టినట్లు తెలిపారు శనివారం విత్తనాలు వస్తాయని సోమవారం నుండి రైతులకు సబ్సిడీపై అందజేస్తామన్నారు. కేజీ ధర 43 రూపాయలు కాగా ఐదు రూపాయలు సబ్సిడీపై కేజీ. 38 రూపాయలకే అందజేస్తు న్నామని తెలిపారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే ఇంకా విత్తనాలు తెప్పిస్తామన్నారు.

ఎన్ఆర్‌టి సొసైటీ అధ్యక్షులుగా డాక్టర్ వేమూరి

ప్రజాశక్తి - తాడేపల్లి

వేమూరి రవికుమార్‌ను అభినందిస్తున్న టిడిపి నాయకులు

ఏపీ ఎన్ఆర్‌టి సొసైటీ అధ్యక్షులుగా డాక్టర్ వేమూరి రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో తెలుగువారిని ప్రపంచంలో నెంబర్ వన్ నిలబెట్టటమే తన లక్ష్యమని ప్రకటించారు. ఎన్నారైల భాగస్వామ్యంతో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు విదేశాల్లో ఉద్యోగ అవకాశాలకు ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నారై పెట్టుబడులను ఆకర్షించడానికి మంత్రి నారా లోకేష్ మరియు సీఈఓ హేమలత రాణి సహకారం తీసుకుంటానని చెప్పారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ఎన్ఆర్ఐ వ్యవహారాలపై మంచి పట్టున్న వేమూరు రవికుమార్ మంచిగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, నాగేశ్వరరావు, ఎంఎల్‌సి అలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ బి.శేషారావు, లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావు, ఎడ్యుకేషన్ ఇన్‌ఫ్రా డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, ఏపిఎన్‌టిసిఎం డి.గణేష్ కుమార్, టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, మాజీ ఎమ్మెల్సీ పి.అశోక్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

దోస్త్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 29న ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - దుగ్గిరాల : గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవా సంస్థ దోస్త్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి సహకారంతో సోమవారం ఉదయం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. చెరుకుపల్లి మండలం గూడవల్లిలో ఉన్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ వారి సహకారంతో జంపాల వారి కాంప్లెక్స్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక బాలుర బాలికల హైస్కూల్, కాలేజీలో మెరిట్ విద్యార్థులకు స్కాలర్ షిప్స్ అందజేస్తామని తెలిపారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న సభ్యులు

కార్యక్రమంలో దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, ఎన్ఆర్ఐ జంపాల సుబ్బారావు, గద్దె శ్రీనివాస్, గద్దె రవీంద్ర, కొండపనేని రవీంద్ర, ఎర్ర మాను మృత్యుం జయరావు, కంభంపాటి మురళి నిమ్మగడ్డ నాని పాల్గొన్నారు.

బధిరుల పాఠశాల నుండి విద్యార్థి అదృశ్యం

ప్రజాశక్తి - పెదకాకాని :మండల పరిధిలోని లీమా బధిరుల పాఠశాల నుండి మణికంఠ 19 సంవత్సరాల వయస్సు కలిగి చెవిటి, మూగ విద్యార్థి ఏప్రిల్ 4వ తేదీ నుండి కనిపించకుండా పోయాడని ఇన్నిరోజులు అతని గురించి

మణికంఠ

విచారించి అతని ఆచూకీ దొరకనందున పోలీస్ స్టేషన్ కు వచ్చి రిపోర్ట్ ఇవ్వడము జరిగినది వేల్పుల నాగమణి తెలిపారు. ఎవరికైనా పైన తెలిపిన వ్యక్తి ఆచూకీ తెలిసిన యెడల పెదకాకాని ఎస్.ఐ-8688831352 ఫోన్ చేయవలసిందిగా పెదకాకాని పోలీసులు కోరారు.

రైతు సేవా కేంద్రాల్లో సబ్సిడీపై వరి విత్తనాలు

ప్రజాశక్తి - కొల్లిపర

రైతులకు వరి విత్తనాలు అందజేస్తున్న వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాస్ రెడ్డి

కొల్లిపర మండల పరిధిలోని రైతు సేవా కేంద్రాల నందు వరి బిపిటి-5204 విత్తనాలు రైతులకు సబ్సిడీ పై పంపిణీ చేయడం జరుగు తుందని వ్యవసాయ అధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భ ంగా వ్యవసాయ అధికారి ఎన్. శ్రీనివాస్ రెడ్డి మాట్లా డుతూ 25 కేజీల బస్తా ధర 1075/- రూపాయలు ఉం డగా సబ్సిడీపై రైతుకు 950/- రూపాయలు అని తెలిపారు. వరి విత్తనాలు కావాల్సిన రైతులు తమ రైతు సేవాకేంద్రాన్ని సంప్రదించాలని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీహరి, భీమవరపు కిషోర్ రెడ్డి, రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

చెక్కును అందిస్తున్న ఎంపిపి, తదితరులు

వైద్య ఖర్చులకు నాలుగు లక్షల చెక్కు మంజూరు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ప్రజల అవసరాలను తెలుసుకొని ఆదుకోవడంలో ప్రభుత్వం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మండలంలోని చిలువూరు గ్రామంలో శుక్రవారం గ్రామానికి చెందిన కాజా సాహెబ్ సుహానా దంపతులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి అందించిన నాలుగు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. వారి పసిబిడ్డ వైద్యం నిమిత్తం మంత్రి నారా లోకేష్ సహకారంతో ఈ చెక్కు మంజూరైనట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు తోటకూర సీతారామయ్య మాజీ జడ్పిటిసి ఏళ్ల జయలక్ష్మి, శేషగిరి ఏసు పాదం, నూరుద్దీన్, మస్తాన్‌వలి, జానీ బాషా, కరుణాకర్, కృష్ణ ప్రసాద్, ఆలపాటి రామారావు తదితరులు పాల్గొన్నారు.

చెక్కును పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను శుక్రవారం టీడీపీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. మంగళగిరి మండలం కాజ గ్రామంలో ఎస్.మేరీకి రూ.1,38,480 వేల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కును, కృష్ణాయ పాలెం గ్రామంలో బుల్లా శేషగిరి రావుకు రూ.75,102 వేల చెక్కును అందజేశారు. నవులూరు గ్రామానికి చెందిన ఆలా పెద గంగరాజుకు రూ. 40,350/- వేల విలువైన చెక్కును, తెల్లమేకల లక్ష్మి తిరుపతమ్మకు రూ.35,000/- వేల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ తోట పార్థసారధి, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గాదె పిచ్చిరెడ్డి, మాణిక్యాల రవి, మంచికలపూడి వైష్ణవి, ఆవల రవికిరణ్, కర్లాటి శివ సత్యన్నారాయణ, కుక్కమళ్ల స్వామి, ఈపూరి పెద్దబ్బాయ్, దొడ్డక నాగేశ్వరరావు, సింహాద్రి భాస్కరరెడ్డి, నవులూరులో గ్రామ అధ్యక్షులు రుద్రు కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గుంటూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు పాల్గొన్నారు.

ఎం ఫార్మసీ పరీక్షా ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో మార్చి నెలలో జరిగిన ఎం ఫార్మసీ 1/2 మొదటి రెండవ సెమిస్టర్ ఫలితాలను, ఫార్మా డి ఐదవ సంవత్సర ఫలితాలను విడుదల చేసినట్లు పరీక్షల నిర్వహణ అధికారి ఆలపాటి శివప్రసాద్ శుక్రవారం తెలిపారు. రీవాల్యుయేషన్ కు జులై మూడో తేదీలో ఒక్కొక్క పేపర్ కు రూ.2070 లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పర్సనల్ వెరిఫికేషన్ జిరాక్స్ కాపీల కొరకు రూ.2190 లు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా స్పెషల్ బీఈడీ మూడవ సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. రూ.1860 లు చెల్లించి రీవాల్యూషన్‌కు జులై 9వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

చలపతి ఫార్మసీలో నేడు, రేపు చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు

లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో ఆనంద్ చెస్‌వింగ్స్ సహకారంతో ఈనెల 28, 29వ తేదీలలో అలిండియా అండర్ 19 చెస్ అండ్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. శుక్రవారం పోటీలకు సంబంధించిన గోడప్రతులను ప్రిన్సిపాల్ రామారావు, ఆనంద్ చెస్ వింగ్స్ డైరెక్టర్ ఎం.గోపీనాథ్ విడుదల చేశారు. కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొత్తంగా రూ.1,20,000లక్షలు నగదు బహుమతులు ఇవ్వటం జరుగుతుందన్నారు. ఈటోర్నమెంట్‌లో పాల్గొనదలిచిన వారు రూ.800లు రిజిస్ట్రేషన్ ఫీజును చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఇతర వివరాల కోసం ఎం గోపీనాథ్ (9703049378)ను సంప్రదించాలన్నారు.

మంగళగిరి ఎయిమ్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు

ఎయిమ్స్ కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఎయిమ్స్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎయిమ్స్ ఉన్నతాధికారులను కలిసి వినతిపత్రం శుక్రవారం అందజేశారు. సకాలంలో వేతనాలు చెల్లించాలని, కోర్టు ఉత్తర్వుల మేరకు కాంట్రాక్ట్ వర్కర్లకు చెల్లించవలసిన ఏరియర్స్, బోనస్ బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. మే నెల వేతనం ఇంతవరకు చెల్లించలేదని, ప్రతి నెల 5 వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కోరారు. 2023 సంవత్సరంలో తొలగించిన ఇంకా 22 మందిని పనిలోకి తీసుకోవాలని కోరారు. రిలీవర్స్ పేరుతో కొంతమందిని తీసుకొని రూ.6000 వేతనం చెల్లిస్తున్నారని, వారికి పూర్తి వేతనం చెల్లించాలని కోరారు. ఎయిమ్స్‌లో పర్మినెంట్ ఉద్యోగాల్లో తీసుకునేటప్పుడు కాంట్రాక్టు వర్కర్లుగా పని చేస్తున్న వారిని అర్హులైన వారిని తీసుకోవాలని వినతి పత్రంలో తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ ఎస్ చెంగయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కే బుజ్జిబాబు, కార్యదర్శి ఎం బాలాజీ, కోశాధికారి జి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు కే రాజమోహన్, ఏ రవికుమార్, ఎన్ ఎం ఎల్ కుమారి, జ్యోతి, సహాయ కార్యదర్శులుగా పాములు, సజీవ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న క్రీడాకారులతో క్రాంతికుమార్

ఫుట్‌బాల్ నల్లమల జోన్ విన్నర్స్ గుంటూరు జిల్లా

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30 వ తేది లలో అన్నమయ్య జిల్లా మదనపల్లిలో జరగబోయే రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్‌కు శుక్రవారం గుంటూరు జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేరేచర్ల గ్రౌండ్‌లో జూనియర్ బాయ్స్ కేటగిరీకి సంబంధించి నల్లమల జోన్ (గుంటూరు జిల్లా, పల్నాడు జిల్లా, బాపట్ల జిల్లా, ప్రకాశం జిల్లా) గుంటూరు జిల్లా ఫుట్బాల్ సెలక్షన్స్ నిర్వహించారు. గుంటూరు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, స్టేట్ జాయింట్ సెక్రెటరీ కుమ్మర క్రాంతికుమార్, గుంటూరు జిల్లా సెక్రెటరీ దుర్గామోహన్ ఆధ్వర్యంలో నల్లమల్ల జోనల్ పోటీలు నిర్వహించారు. ఈ జోన్‌లో ఫైనల్ మ్యాచ్‌లో పల్నాడు జిల్లా, గుంటూరు జిల్లా తలపడగా పల్నాడు జిల్లాపై గుంటూరు జిల్లా 1-0 తో విజయం సాధించింది. ఈ సందర్భంగా విజేతలను, పాల్గొన్న క్రీడాకారులను క్రాంతికుమార్ అభినందించారు.

జిందాల్ ప్లాంట్‌ను సందర్శించిన ముఖ్యమంత్రి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం యడ్లపాడు మండలం కొండవీడు గ్రామంలోని జిందాల్ పట్టణ చెత్త నిర్వహణ ప్లాంటును సందర్శించారు. గుంటూరు జిల్లా ఆర్.వి.ఆర్ అండ్ జేసి కళాశాలలో నిర్వహించిన ఏఐ హ్యాకథాన్‌లో పాల్గొన్న అనంతరం జిందాల్ ప్లాంటును సందర్శించారు. ప్లాంట్‌లో వ్యర్థాలను వేరు చేయడం, విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి వివరాలను ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. విజయవాడ, గుంటూరుతో పాటు మొత్తం 12 మున్సిపాలిటీల నుంచి ఘన వ్యర్థాలను గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ కు తరలిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతిరోజూ ప్లాంట్ కు రానున్న 1,400 మెట్రిక్ టన్నుల చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందనిబ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. జిందాల్ స్టీల్ ప్లాంట్ సందర్శనలో ముఖ్యమంత్రితో పాటూ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్, చిలకలూరి పేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, పాల్గొన్నారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి గుంటూరు జిల్లాలోని పొత్తూరులో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్ వద్ద చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, ఎస్.పి కంచి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, భాష్యం ప్రవీణ్, యరపతినేని శ్రీనివాస రావు, కన్నా లక్ష్మీ నారాయణ,చదలవాడ అరవింద బాబు, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ లు స్వాగతం పలికారు.

ప్లాంట్ సందర్శనలో ముఖ్యమంత్రి చంద్రబాబు

జిందాల్‌ప్లాంట్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, చదలవాడ, జూలకంటి,చీఫ్‌విప్ జీవీ తదితరులు

బదిలీ టీచర్ల జీతాల సమస్యను పరిష్కరించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రమోషన్లు పొందిన ఉపాధ్యాయులు ఎస్ఆర్‌లు అప్‌డేట్ చేసి, ఎల్‌పిసిలు ఇవ్వాలని గుంటూరు తూర్పు ఎంఈఓ ఎండీ ఖుద్దూస్‌ను యుటిఎఫ్ నాయకులు కోరారు. ఈ మేరకు శుక్రవారం యుటిఎఫ్ నగర కమిటీ ఆధ్వర్యంలో పలు అంశాలపై ఎంఇఒకు ప్రాతినిధ్యం చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కళాధర్ మాట్లాడుతూ మంగళగిరి కార్పొరేషన్ నుంచి బదిలీపై గుంటూరు కార్పొరేషన్‌కి వచ్చిన ఉపాధ్యాయుల ఎస్ఆర్‌లు, ఎల్‌పిసిల కోసం మంగళగిరి ఎంఇఒకు రిక్వెస్ట్ లెటర్ పంపించాలని కోరారు. అదేవిధంగా ఎస్జీటీ నుండి పిఎస్ హెచ్‌ఎం పదోన్నతి పొందిన వారికి ఇంక్రిమెంట్లు మంజూరు చేసి పే ఫిక్సేషన్ చేయాలని కోరారు. తగిన చర్యలు తీసుకొని బదిలీపై వచ్చిన వారి జీతాలు జాప్యం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెల్లంకొండ ప్రసాదు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు ఎం కోటిరెడ్డి, నగర అధ్యక్షులు ఎం.చిన్నయ్య, నగర నాయకులు రెహమాన్, శివరామిరెడ్డి, చంద్రశేఖర్, నరసింహారావు, షబ్బీర్, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఎంఇఒకు వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఎల్.ఎ.సి మెంబర్‌గా గుమ్మడి సీతారామయ్య చౌదరి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సెంట్రల్ గవర్నమెంట్ హెల్త్ స్కీమ్ (సి.జి.హెచ్‌ఎస్) లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యునిగా గుంటూరుకు చెందిన విశ్రాంత సెంట్రల్ జి.ఎస్.టి సూపరింటెండెంట్ గుమ్మడి సీతారామయ్యచౌదరిని నియమిస్తూ, సి.జి.హెచ్.ఎస్ అడిషనల్ డైరెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన రెండేళ్ళ పాటు కొనసాగనున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు తరుపున నియమితులైన సీతారామయ్యను శుక్రవారం సెంట్రల్ జి.ఎస్.టి కమిషనర్ సుజిత్ మల్లిక్ కన్నవారితోటలోని జి.ఎస్.టి భవన్ లో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లిక్ మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య పరిరక్షణకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా సీతారామయ్యచౌదరి కృషి చేయాలని సూచించారు. ఎ.పి సెంట్రల్ జి.ఎస్.టి పెన్షనర్ల సంఘ నేతలు టి.వివేకానంద, గద్దె తిలక్, పి.వి. సత్యనారాయణ, పి.కోటేశ్వరరావు, ఎన్.ఎస్. నగేష్ బాబు, కె.సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

అమరావతి కార్పొరేట్ల రాజధాని

పేదలకు భాగస్వామ్యం లేదు - నిర్మాణంలో భారీ అవినీతి

కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ విమర్శ

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతి ప్రజా రాజధాని కాదని కార్పొరేట్లకు అనుకూలమైన రాజధాని అని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ తెలిపారు. రాజధాని నిర్మాణంలో భారీ అవినీతి జరుగుతుందన్నారు. గుంటూరులోని ఒక హోటల్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను అమరావతి అంతా తిరిగానని ఎక్కడా స్థానికులకు ఉపాధి లేదన్నారు. కార్పొరేట్ సంస్థలు నిర్మాణాలను చేపట్టారని చెప్పారు. రాష్ట్రంలో 23 జిల్లాల వాళ్లు అమరావతిని ఇష్టప డడం లేదన్నారు. నేను అమరావతికి వ్యతిరేకం కాదన్నారు. అయితే అందరి భాగస్వామ్యం తో నిర్మాణాలు జరగాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 34వేల ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టడం లేదన్నారు. 10 ఏళ్ల క్రితం రైతుల నుంచి 34వేల ఎకరాలను తీసుకుని ఇప్పటి వరకూ వారికి రిటర్న్ బుల్ ప్లాట్ లు ఇవ్వలేదన్నారు. అమరావతిలో 50 అంతస్తుల భవనాలను కట్టాలంటే పదింతలు నిర్మాణ ఖర్చు పెరుగుతుందన్నారు. ఈచంద్రబాబు హయాంలో నాలుగైదు బిల్డింగులు కట్టినా, ఆపై వచ్చే వాళ్ళు మరో ప్రాంతం అనరని గ్యారెంటీ ఏంటి? అని ఆయన ప్రశ్నించారు. కొన్ని సంస్థల వారికి ఒక మంత్రి భూములు ఇస్తాం. మాకేమి ఇస్తారని అడుగుతున్నారని ఆరోపించారు. అమరావతి భూ కేటాయింపుల్లో ముడుపులు తీసుకుంటున్నారని తెలిపారు. కమిషన్ల కోసం బనకచర్ల ప్రాజెక్ట్ చేపడుతున్నారని ధ్వజమెత్తారు. పోలవరం పూర్తి కాకముందే, బనకచర్ల అనే మరో కొత్త ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం తెరమీదకు తేవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ ప్రాథమిక విద్యను పేదలకి దూరం చేస్తున్నారని, దశల వారిగా పాఠశాలలనీ ఎత్తి వేస్తున్నారని తెలిపారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియం విద్య కూడా దూరం చేస్తున్నారని ఆరోపించారు.